సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 1 మార్చి 2024 : పేజీలు 11

## ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్

# అధికారుల పాత్ర క్రియాశీలకం

### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల దృాఎష్ట్యా గురువారం జూబ్లీహిల్స్ లోని సేవాలాల్ బంజారా భవన్ లో ఎన్నికల సెక్టోరల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టోరల్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై అంశాల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి నిర్వర్తించవలసిన విధుల గురించి తెలియజేస్తూ రూపొందించిన హ్యాండ్ బుక్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో నెలకొని ఉన్న పరిస్థితులను ముందుగానే గమనిస్తూ, ఎప్పటి కప్పుడు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందు కోసం వల్నరబుల్ మ్యాపింగ్ తయారు చేయాలని ఈ మ్యాప్ ను ఎన్నికల పరిశీలకులు వల్నరబుల్ మ్యాపింగ్ ప్రకారం క్షేత్ర స్థాయిలో వారు పరిశీలిస్తారని జిల్లా ఎన్నికల మిగతా 2లో



## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే

# సహించేదిలేదు

- తహశీల్దార్ టి సుచరిత
- సర్వే నంబర్ 183లో 4 గదులు
- సర్వే నంబర్ 675, 676లో 5 గదులు కూల్చివేత
- బస్తీ దవాఖానా ముందు కబ్జాకోసం పెట్టిన డబ్బా తొలగింపు



జవహర్ నగర్, మేజర్న్యూస్ః ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించేదిలేదని కాప్ర మండల తహశీల్దార్ టి సుచరిత హెచ్చరించారు. జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలను గురువారం తహశీల్దార్ ఆదేశాల మేరకు గిర్ధవార్ శ్రీలక్ష్మి కూల్చివేయించారు. సర్వే నంబర్ 183లో 4 గదులు, 675, 676లో 5 రూములను జేసిభి సహయంతో కూల్చివేశారు. నొబుల్ స్కూల్ సమీపంలో బస్తీ దావఖాన ఎదుట అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాను తొలగించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. ...జవహర్ నగర్ కార్పోరేషన్లోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దన్నారు. ప్రభుత్వ భూములను లే అవుట్ చేస్తున్న కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేదలు మోసకారుల మాటలు నమ్మి ప్రభుత్వ భూమి కొని మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ మానసిక ఉల్లాసం

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. గురువారం నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెలలో గచ్చిబౌలిలో నిర్వహించిన తెలంగాణ ఉమెన్స్ ఛాంపియన్షిప్, తెలంగాణ మెన్స్ ఛాంపియన్షిప్, ఓవరాల్ ఛాంపియన్షిప్, మార్చ్ ఫస్ట్ పోటీల్లో తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ క్రీడాకారులు విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానందని వారి నివాసంలో అసోసియేషన్ లైఫ్ అధ్యక్షుడు మర్రి లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవితంలో మన ఆరోగ్యం ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపేందుకు అథ్లెటిక్ క్రీడా ఒక జీవిత భాగస్వామి అయిందని, ప్రతి ఒక్కరూ ఈ క్రీడలను నేర్చుకునేందుకు కృాఎషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ప్రభు కుమార్, ట్రెజరర్ డి.లక్ష్మి రామస్వామి, సునీల్, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో దగాబడ్డ ఆర్టీసీ కార్మికుల్ని ఆదుకోవాలి

### సమస్యల వలయంలో ఆర్టీసీ కార్మికులు పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞాపన పత్రం అందజేసిన కార్మిక సంఘం నాయకులు

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర వహించిన ప్రజా రవాణా సంస్థ కార్మికులు గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డికి నేరుగా విన్నవించుకునే విస్సలు బాటు కల్పించాలని కోరగా గురువారం ఆ అవకాశం మాకు లభించిందని పేర్కొన్నారు. అందుబాటులో మిగతా 2లో



# ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర క్రియాశీలకం

**మొదటి పేజీ తరువాయి :**అధికారి సెక్టోరల్ అధికారులకు సూచించారు. ఇదివరకు పని చేసాం కదా అనే భావనతో విధులను ఎంతమాత్రం తేలికగా తీసుకోకూడదు అని, ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తలను సూచించారు. ఎన్నికల కమిషన్ ఎప్పటి కప్పుడు నియమ నిబంధనలు మార్పు చేస్తుంది. ఎవరైనా విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శిస్తూ నిర్లక్ష్యానికి తావిస్తే, వారిపై చర్యలు తప్పవన్నారు. సెక్టోరల్ అధికారులు శిక్షణ తరగతులకు హాజరు కాని వారి పై షోకాజ్ నోటీసు జారీ చేస్తామని అన్నారు. సెక్టోరల్ అధికారులు పారదర్శకంగా, నిబంధనల మేరకు విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో తాజా స్థితిగతులను పరిశీలించాలని, గత ఎన్నికల్లో చోటు చేసుకున్న సంఘటనలు, పూర్తి వివరాలు నివేదిక సమర్పించాలని సూచించారు. సెక్టోరల్ అధికారు లకు ఎన్నికల సమయంలో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అధికారాలు ఇస్తామన్నారు. ప్రధానంగా ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకోకుండా నిలువరించే వారిని, అలాగే ఓటర్లను ప్రభావితం చేసే వారిపై నిఘా పెట్టి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు, సెక్టోరల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**★ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేయాలి :** పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, ముఖ్యంగా వల్నరబులిటి మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికలలో ఓటర్లను వివిధ రకాలుగా ప్రభావితం చేసే అవకాశాలు ఉన్నందున, కట్టుదిట్టమైన నిఘా ఉంచాలన్నారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రాంతాలను సందర్శిస్తూ వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం సెక్టోరల్ అధికారులకు ఈవీఎంల నిర్వహణపై అవగాహన కల్పించి, ఈవీఎంలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. శిక్షణ తరగతుల్లో అడిషనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రె, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, ఈ.వి.డి.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఏసిపి లు, సెక్టార్ అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టర్ మల్లేష్‌ని అభినందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కొల్లాపూర్ లో పోయిన వారం క్రితం తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగినటువంటి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో చింతల్ లో నివసించే మల్లేష్ 100 కేజీల విభాగంలో రెండో స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానందను గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి విజయాలను మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేషాచారి, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, నాగలక్ష్మి, సరిత, తదితరులు పాల్గొన్నారు.



## షిర్డీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన హైదరాబాద్ ఎస్టేట్ ఆఫీసర్ ఖానాపూర్ చంద్రకళ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భవాని కాలనీలోగల శ్రీ షిర్డీసాయిబాబా దేవాలయంలో గురువారం హైదరాబాద్ ఎస్టేట్ ఆఫీసర్,డిప్యూటీ కలెక్టరు ఖానాపూర్ చంద్రకళ ఆలయంలో సాయిబాబాకు అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గణేష్ జోషి మహరాజ్ ప్రత్యేకంగా డిప్యూటీ కలెక్టరు చంద్రకళను ఆశీర్వదించి,ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నీలకంఠం,ఆశోక్‌కుమార్,ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుటుంబంచేత ఆలయంలో ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సత్కరించిన సంపత్‌కుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్‌గా కె.శ్రీనివాస్‌రెడ్డి గురువారం నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ప్రముఖ సంఘ సేవకులు సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డిని ప్రత్యేకమైన మాలతో శాలువాకప్పి ఘనంగా సత్కరించి, ఆయనచేత కేక్ కట్‌చేయించి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంపత్‌కుమార్ మాట్లాడుతూ మీడియా అకాడమి చైర్మన్‌గా కె.శ్రీనివాస్‌రెడ్డిలాంటి వారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఎంతో అభినందనీయమన్నారు. పత్రిక రంగంలో ఎంతో అనుభవంగల శ్రీనివాస్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఈ పదవిలో నియమించడంవల్ల,జర్నలిస్టుల కష్టానష్టాలపై ఆయనకు ఎంతో అవగాహన ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై శ్రీనివాస్‌రెడ్డి తగిన న్యాయం చేస్తారనే ఆశతో జర్నలిస్టులు ఉన్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి, నూతన చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డినికల్సి శుభకాంక్షలు తెలిపారు. .



# ఘనంగా కొంపల్లి పురపాలక చైర్-పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : కొంపల్లి పురపాలక చైర్-పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణలు కొంపల్లిలోని వారి నివాసమునకు వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో దగాబడ్డ ఆర్టీసీ కార్మికుల్ని ఆదుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :**ఉన్న ఎస్ డబ్ల్యూ సి ఐ ఎన్ టి యు సి నాయకులు కె.రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.అబ్రహాం, డి.గోపాల్ అడిషినల్ ప్రధాన కార్యదర్శులు లతో పాటు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో కలసి ముఖ్యమంత్రితో భేటీ అయినట్లు తెలిపారు. ఆర్టీసి కార్మికుల సమస్యలపై విజ్ఞాపన పత్రం ఇవ్వడంతో పాటు వివరంగా కార్మిక సమస్యలు చెప్పడం జరిగింది. వెంటనే సీఎం ఓ పేషిలో పనిచేస్తున్న ఐఏఎస్ ఆఫీసర్ మానిక్ రాజ్ ని పిలిచి నాయకులు అందించిన విజ్ఞాపన పత్రాన్ని అతనికి ఇచ్చి ట్రాన్స్ ఫోర్ట్ విభాగాన్ని చూస్తున్న షానవాజ్ ఖాసిం కి ఇచ్చి వారితో ప్రతి అంశం పైన కూలంకుషంగా చర్చించి ప్రతి సమస్య పైన రిపోర్ట్ ఇవ్వాలని నేరుగా సీఎం ఆదేశించినట్లు పేర్కొన్నారు. అధికారి షానవాజ్ ఖాసిం ను సీఎంఓఆఫీస్ సచివాలయానికి పోయి కలిసాము. విజ్ఞాపన పత్రంలో పొందుపరిచిన ప్రధాన అంశాలైన వెల్ ఫేర్ కమిటీలను రద్దుచేయాలని.యూనియన్లను అనుమతించాలని. విలీనానికి సంబంధించి వెంటనే అపాయింటెడ్ డే ప్రకటించాలని,విలీన కమీటీలో యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించి విధి విధానాలు ప్రకటించాలని. 1-4-2017 వేతన సవరణ 31.1 గ్రా మెర్జ్ చేసి 30% ఫిట్ మెంట్ తో అరియర్స్ చెల్లించే విధంగా ప్రకటించాలని. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి ప్రకటించిన 2013 వేతన సవరణ అరియర్స్ 50% బాండ్ల డబ్బులు తక్షణమే చెల్లించాలని. 9 గ్రా ల అరిర్స్ డబ్బులు చెల్లించాలని. 2019 సమ్మె సమయంలో పెట్టిన పోలీస్ కేసులు ఎత్తివేయాలని. గత ప్రభుత్వ హాయంలో పైరవిలతో అక్రమంగా మోస్ట్ జానియర్స్ ఓడి చేస్తున్న వారిని తొలగించి నోటీస్ బోర్డు పైన వేసి సీనియార్టి ప్రకారం అలాట్ చేయాలని తదితర సమస్యలను ఎన్నికల కోడ్ లోపే పరిష్కరించాలని అధికారికి వివరించారు. ఆర్టీసి యాజమాన్యం తరవున సజ్జనార్ ఎండి, క్రిష్ణకాంత్ ఈడి () మరియు ఎఫ్ ఎ కూడ కలువడం జరిగిందన్నారు. 10 సంవత్సరాల నుండి వివిధ రకాలుగా ఇబ్బందుల పడ్డ మన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నది.అతి త్వరలో మన సమస్యలు పరిష్కారం అవుతాయని రాజిరెడ్డి ఆశాభవం వ్యక్తం చేశారు.

# జాజులకు ఎంపీ సీటు ఇవ్వాలి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : భువనగిరి లోక్ సభ స్థానం నుండి బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని బీసీ కుల సంఘాల జెఏసి నేతలు సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు.ఛైర్మెన్ కుందారం గణేశా చారి ;చిన్న శ్రీ శైలం యాదవ్ :బాలగోనీ బాలరాజు గౌడ్ ;ఉప్పరి శేఖర్ సాగర ఈమేరకు ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.పార్టీలకు అతీతంగా అందరూ జాజుల పట్ల సంఘీభావం ఉందని అన్నారు.బీసీ ల హక్కుల కోసం రెండున్నర దశాబ్దాలుగా కాజుల సమాజ సేవ చేస్తున్నారని అన్నారు.జనాభా దామాషా ప్రకారం బీసీ లకు ఎంపీ సీట్లు ఎక్కువ ఇవ్వాలని కోరారు.

# మొదటి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను హైదరాబాద్‌లో పారంభించిన మోడ్మెడ్



హైదరాబాద్ మేజర్ న్యూస్: బహుళ వైద్య ప్రత్యేకతల కోసం ఆల్ ఇన్ వన్ క్లౌడ్ సొల్యూషన్లను అభివృద్ధి చేస్తున్న యూఎస్ కు చెందిన ప్రాక్టీస్ టెక్నాలజీ లీడర్ అయిన మోడ్మెడ్ కంపెనీ భారతదేశంలో తన మొదటి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జిసిసి)ని హైదరాబాద్ లో తమ శాఖ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. హైటెక్ సిటీలో కొత్త సదుపాయంలో ఉన్న జిసిసి, భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జిసిసి హబ్ లలో హైదరాబాద్లో, నూతన ఆవిష్కరణలను పెంపొందించడానికి మరియు సమృద్ధిగా ఉన్న సాంకేతిక ప్రతిభను ఉపయోగించుకోవడంలో మోడ్మెడ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. మోడ్మెడ్ జిసిసి అత్యాధునిక సదుపాయాలతో సుమారుగా 20,000 చదరపు అడుగులు విస్తీర్ణంలో . మోడ్మెడ్ ఈ సంవత్సరం చివరి నాటికి దాని ప్రస్తుత 100 మంది ఉద్యోగుల నుండి 200కి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది మరియు ఇంజినీరింగ్, ఉత్పత్తి అభివృద్ధి మరియు మద్దతులో అనేక స్థానాల్లో చురుకుగా రికట్ చేస్తోంది.ప్రపంచవ్యాప్తంగా వైద్యులతో సహా 1,700 కంటే ఎక్కువ మంది ఉద్యోగులతో, మోడ్మెడ్ అలర్జీ, డెర్మటాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆప్తాల్మాలజీ, ఆర్థోపెడిక్స్, ఓటోలారిన్జాలజీ, పెయిన్ మేనేజ్మెంట్, ప్లాస్టిక్ సర్జరీ, పాడియాట్రీ మరియు యూరాలజీ ప్రాక్టీస్ల కోసం మెడికల్ స్పెషాలిటీ-నిర్దిష్ట క్లౌడ్ ప్లాట్ఫారమ్లను అందిస్తుంది. ఈ సందర్భంగా మోడ్మెడ్ సహ వ్యవస్థాపకుడు మరియు సీఈవో డేనియల్ కేన్ మాట్లాడుతూ, హైదరాబాద్లో మా విస్తరణను ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము, ఇది మా ప్రయాణంలో ఒక అద్భుతమైన మైలురాయిని సూచిస్తుంది. నగరం యొక్క శక్తివంతమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థ మరియు ప్రతిభ సంపద మా వృద్ధి పథాన్ని కొనసాగించడంలో మాకు సహాయపడతాయి అని ఆశిస్తున్నాను అని అన్నారు.

# లగ్జరీ యూరోపియన్ ఫర్నీచర్‌లోకి ఆల్టైరో..

## - హైదరాబాద్‌లో 12,000 చదరపు అడుగుల్లో స్టోర్ ప్రారంభం - దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో స్టోర్స్ ఏర్పాటు చేస్తాం : ఆల్టైరో ఎండీ చందన కోగంటి




హైదరాబాద్, మేజర్ న్యూస్: లగ్జరీ యూరోపియన్ ఫర్నీచర్ మార్కెట్లోకి ఆల్టైరో ఎంట్రీ ఇచ్చింది. మూడు అంతస్తుల్లో 12,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాదాపూర్ కావూరి హిల్స్లోఏర్పాటైన తొలి స్టోర్ను కంపెనీ గురువారం ప్రారంభించింది. ప్రధానంగా యూరప్ లో డిజైన్,తయారీ చేపట్టిన వినూత్న,నాణ్యమైన లగ్జరీ ఫర్నీచర్ను సరసమైన ధరల్లో విక్రయిస్తామని ఆల్టైరో ఎండీ చందన కోగంటి ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ధర రూ.5 లక్షలతో ప్రారంభమై రూ.5 కోట్ల వరకు ఉంటుందన్నారు. ప్రతి ఉత్పాదన డిజైన్, కలర్ వేటికవే ప్రత్యేకమని చెప్పారు. కస్టమర్ల అభిరుచులకు తగ్గట్టుగా ఆల్టైరో నిపుణుల బ్రాఎందం విభిన్న ఉత్పత్తులను సూచిస్తుందని వివరించారు. ఔట్డోర్ ఫర్నీచర్ సైతం ఆఫర్ చేస్తున్నట్టు చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో స్టోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు.

రియల్టీ రంగంలో వృాఎద్ధి మార్కెట్లలో హైదరాబాద్ ఒకటని చందన తెలిపారు. హైదరాబాద్లో అపార అవకాశాలు ఉన్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో లగ్జరీ హోమ్స్ వచ్చే అయిదేళ్లలో పెద్ద ఎత్తున వస్తున్నాయి. 6,000 నుంచి 15,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో ఇవి ఏర్పాటవుతున్నాయి. పెద్ద క్లయింట్స్ అంతా నాణ్యమైన, ఖరీదైన ఫర్నీచర్ కోరుకుంటారు. ఒకరి ఇంట్లో ఉన్నవి తమ ఇంట్లో ఉండకూడదన్న ఆలోచన కస్టమర్లలో ఉంది. అందుకే ప్రత్యేక, ఖరీదైన ఫర్నీచర్ను కోరుకుంటున్నారు. ఆల్టైరోకు ఈ అంశాలు కలిసి వస్తాయి. ఫర్నీచర్ రంగంలో ప్రత్యేకత చూపిస్తాం అని వివరించారు. భారత లగ్జరీ ఫర్నీచర్ విపణి 2023లో రూ.36,100 కోట్లు ఉంది. ఏటా 4.24 శాతం వార్షిక వృాఎద్ధితో పరిశ్రమ 2029 నాటికి రూ.44,400 కోట్లకు చేరుతుందని అంచనా అని కంపెనీ తెలిపింది.

# నిధులు మంజూరు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం, గాంధినగర్ డివిజన్ లోని పలు బస్తీ ల్లో నూతన మంచి నీటి మరియు సెవరేజీ పైప్ నిర్మాణాలను ప్రారంభిస్తామని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ గ తెలిపారు.డివిజన్ లో ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించేందుకు జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి తో సమీక్షించి,సమస్యలపై అందించిన నివేదికల ఆధారంగా రూ: 87 లక్షల బోర్డ్ నిధులను మంజూరు చేయించామని కార్పొరేటర్ గారు వివరించారు. 2.80 లక్షల నిధులతో ఎల్లయ్య బస్తిలో నూతన సెవరిజీ మరియు 5.50 లక్షల వ్యయంతో చిక్కడపల్లి,బాపునగర్ లో నూతన మంచినీటి పైప్ లైన్ నిర్మాణాలను మరో వారం రోజుల వ్యవధిలో ప్రారంభోత్సవం చేస్తామని, వీటితో పాటు మరికొన్ని చోట్ల కూడా జలమండలి కి సంభందించిన అభివృాఎద్ధి పనులను మొదలు పెట్టేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు.బిజెవైఎం నగర పూర్వ అధ్యక్షులు ఎ.వినయ్ కుమార్ వాటర్ వర్క్స మేనేజర్ కృాఎష్ణ మోహన్, లైన్ ఇన్స్పెక్టర్ శంకర్ లతోకలిసి ఎల్లయ్య బస్తీలో పర్యటించిన సందర్భంలో కార్పొరేటర్ తాము డివిజన్ అభివృాఎద్ధి కొరకు చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలియచేశారు.

## ప్రతిక్షణం ప్రజాహితం కోసం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు







దుండిగల్ మేజర్ న్యూస్ :ప్రతిక్షణం ప్రజాహితం కోసమే కృాఎషి చేస్తున్నామని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృాఎద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా అవసరాలను గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. అనంతరం వివిధ శుభకార్యాలకు రావాల్సిందిగా పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : మాజీ వార్డ్ కమిటీ సభ్యులు బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ పాష పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శాలువా కప్పి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సత్యం చారి ,డివిజన్ జర్నల్ సెక్రెటరీ అబ్బాస్ , జమీర్, నిజాం పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సురేష్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బచ్చులకూర సురేష్ సీ సీ ఎల్ విద్యార్థి .కవి గాయకుడు. విద్యార్థి నేత.తెలంగాణ ఉద్యమం లో పనిచేశాడు.వ్యాసరచన పోటీల్లో విజేత.చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ లో నిత్య విద్యార్థి..తెలంగాణ గురుకుల లెక్చరర్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు.కోదాడ స్వస్థలం.కేసీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు రామ్ ప్రతాప్ రాయ్ శ్రీవాత్సవ్ విద్యార్థి గాయకుడు సురేష్ కెరీర్ కు సహకరించాడు.ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సురేష్ ను రామ్ ప్రతాప్ రాయ్ శ్రీవాత్సవ్ కాయస్థ శాలువాతో సత్కరించి అభినందించారు.

## డిసిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకురాలు వసంత




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిహెచ్ఎంసి ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వసంత, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సుజాత రెడ్డి, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బుచ్చమ్మ ,సుజాత రెడ్డిలు ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ సమస్యలపై వచ్చిన వారికి నాణ్యమైన సేవలందించాలని కోరినట్లు వసంత తెలిపారు.

## ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలకు మేయర్‌కు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్ప్రింగ్ విల్లే కాలనీ వాసులు గురువారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ వేంకటేశ్వర శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ శివ నందీశ్వర గణపతి సుబ్రహ్మణ్య సాయినాథ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ ప్రెసిడెంట్ మారుతి సాగర్, స్ప్రింగ్ విల్లే కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథ్ జయంతి

యువకలావాహిని ఆధ్వర్యంలో సినీ దర్శకుడు కే.విశ్వనాథ్ జయంతి వేడుకలు రవీంద్రభారతి లో నేటి సాయంత్రం 6గంటలకు నిర్వహిస్తున్నారు.తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి కే.లక్ష్మణ్ సారిపల్లి కొండలరావు అతిథులుగా హాజరవుతారు.డబ్బింగ్ జానకి /సినీ నటుడు హెమసుందర్ లకు విశిష్ట నటనా వురస్కారాలు ప్రదానం చేస్తున్నారు.ఈ సంధర్భంగా సినీ సంగీత విభావరి ఉంటుందని సంస్థ అధ్యక్షులు లంకా లక్ష్మీ నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.

ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్

**IN THE COURT OF THE IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT HAYTHNAGAR**

O.S.No. 74 OF 2024

BETWEEN:

1.SUSHILA BAI and 7 others ...Plaintiff/s

AND

1. JANIGE YADAIAH S/O JANIGE LAXMAIAH, Age about : year Occupation : Bussiness, R/o H.No. 11-14-1/5 , Road No .05, Beside Killa Maisamma, Temple, Haripuri Colony, Kothapet, Saroor Nagar, Ranga Reddy District-5000035,
2. The Mandal Thasilder Office Abdulla purmet, Abdullapurmet Mandal, Rangareddy -District Telangana-500074.
3. All concerned. ..Defendants

Whereas the above-named Plaintiffs have filed the above suit seeking the declaration as legal heirs ofLate Shobha Lal Jain S/O Late Govindramji @ Govindram. Therefore, all concerned are hereby requested to appear before the Hon'ble court at 10.30 A.M. on 04-03-2024 either in person or through Counsel duly instructed if you have any objection. Otherwise, the matter will be heard and decided exparte in your absence.

SHOBHALAL JAIN , DOC NO. 6042/1981

SCHEDULE OF PROPERTY

All the piece and parcel of the Open land bearing Plot No.152, admeasuring 300 Sq.Yards or its equivalent to 250.840 Sq.Mtrs., in Survey Nos.224,231 Situated at Pasmamla Village, Haythnagar Revenue Mandal old, Abdullapurmet Revenue Mandal,Ranga Reddy District, Under PeddaAmberpet Municipality, Underregistration Sub District, Haythnagar, and Bounded by: NORTH :Plot No.151; SOUTH : Plot No.153; EAST : Plot No.163; WEST : 25ft.Wide Road

(Naveen Kumar Kothoju)
ADVOCATE,
Hayathnagar, Hyd. Ph: 9014433300,

# పార్కు స్థలాలను రక్షించాలి

## కార్పొరేటర్ చిట్ల దివాకర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా ప్రయోజనాలకు వినియోగించాల్సిన స్థలాన్ని కబ్జా చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని, సాయి కృష్ణ పార్క్ ని కబ్జాకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని పార్కు స్థలాలను రక్షించాలి కార్పొరేటర్ చిట్ల దివాకర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రజలతో కలిసి సాయి కృష్ణ పార్క్ ని కబ్జా కాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక కార్పొరేటర్ చిట్ల దివాకర్ నిజాంపేట్ మునిసిపల్ కమిషనర్ ని కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 4 గు సంవత్సరాలుగా లక్షల రూపాయలు ఖర్చుచేస్తూ ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కాపాడుకొంటున్న పార్క్ ను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్లకుండా కాపాడలిసిన భాధ్యత అందరిదీ అని పిలువునిచ్చా. ఇలాంటి విషయాలలో పార్టీలకు అతీతంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతో ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులూ కోలన్ గోపాల్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రట్రీ సాంబశివ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు కలవడం జరిగింది. అక్కడ నుండి సాయికృష్ణ కాలనీ పార్క్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొనడం జరిగింది.

# శేరిలింగంపల్లిలో విశాల్ మెగామార్ట్

## ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన విశాల్ మెగా మార్ట్ ను గురువారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ గౌడ్, విరేశం గౌడ్ , లయన్ బాబు రావు ,నామాల అశోక్, వెంకట్ రెడ్డి పటేల్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ , మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, జనార్దన్ రెడ్డి,పద్మారావు,పొడుగు రాంబాబు, రాంచందర్, శ్రీనివాసముదిరాజు,శ్రీనివాస్, రాములు, రమేష్, రమణయ్య, ఫక్రుద్దీన్, లక్ష్మణ్ యాదవ్, సుభాష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ ఇండ్ల స్థలాలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

**• స్థానికులు ఆందోళన • మాకు న్యాయం చేయాలి : బస్తీ వాసులు • ఎన్టీఆర్ నగర్ లో నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్టీఆర్ నగర్ బస్తీ వాసులు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్..**



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : : మహేశ్వరం నియోజవర్గం ఎన్టీఆర్ నగర్ బస్తీలో నివాసం ఉండే పేదలకు ప్రభుత్వం వెంటనే ఇండ్లను క్రమబద్ధీకరణ చేయాలని దిఆర్బన్ హట్స్, స్లమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ ట్విన్ సిటీస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. గురువారం ఎన్టీఆర్ నగర్ చింత చెట్ల వద్ద బస్తీ వాసులతో కలసి ఇండ్లను క్రమబద్ధీరణ చేయాలని డిమాండ్ చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ సర్వేనెంబర్ 9/1లో దాదావు 45 ఎకరాలలో 1986 నుంచి 3వేల కుటుంబాలు నివాసం ఉంటున్నారని తెలిపారు. దశాబ్దాలుగా ఇండ్ల పట్టాలను రెగ్యూలర్ చేస్తామని రాజకీయ పార్టీలు హామీలు ఇచ్చి ఇప్పటి వరకు నేటికి నెరవేర్చలేదని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఎన్టీఆర్ నగర్ ఇళ్ల క్రమబద్ధీకరణ జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ఎన్టీఆర్ నగర్ వచ్చి ఇళ్ల క్రమబద్ధీకరణ చేస్తానని హామీ అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైన రాష్ట్రంలో అధికారం లో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు వర్గలకు ప్రజలకు న్యాయం జరిగేలా ఎన్టీఆర్ నగర్ ఇండ్ల స్థలాలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ప్రభుత్వం. ఆదికారులు స్పందించకుంటే త్వరలోనే నగరంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి మాకూ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ బస్తీ వాసులు సామల చంద్రయ్య, శంకర్ మహారాజు, పోచయ్య, యాద య్య, మమ్మద్ అజీమ్, చింతల శోభరాజీ, ఎండి రియాజ్, సయ్యద్ అజీబాబు, సుజాత, శరద, మాడ పాట్టి గౌరి, సురేష్, మోసిన్, లక్ష్మి, మేడి పుష్ప, సత్తమ్మ, సహినబేగం, నకిరేకంటి శరద తదితరులు పాల్గొన్నారు.

# విమర్శలు మానుకొని... అభివృద్ధికి సహకరించండి

## సింద శ్రీకాంత్



కూకట్పల్లి,మేజర్న్యూస్ : కాలేశ్వరం ప్రాజెక్ట్ కు సంబంధించి కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యత రహితంగా ఉన్నాయని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నేవది సిద శ్రీకాంత్ అన్నారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసారి ఎండాకాలం నీళ్ళు లేకపోతే ప్రజలకు కేసిఆర్ గుర్తొస్తాడు అని వ్యంగ్యాకారంగా మాట్లాడడం హాస్యాస్పదం గా ఉందని ఎద్దేవా చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ కృంగినవుడు నేషనల్ డాం సేఫ్టీ అథారిటీ నివేదిక లో బ్యారేజ్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, డిజైనింగ్ ప్లానింగ్ లో తేడాలు ఉన్నాయని అన్నార. నాణ్యత సరిగ్గా లేదని, నిర్వహణలో లోపాలు వల్ల బ్యారేజ్ పిల్లర్స్ కృంగి పోయాయి అని నివేదిక ఇచ్చింది అన విషయం మర్చిపోయి కేటీఆర్ మాట్లాడుతున్నారని శ్రీకాంత్ విమర్శించారు.విజిలెన్స్ ఇచ్చిన నివేదికలో సైతం నాణ్యత మెయింటెనెన్స్ లో లోపాలు ఉన్నా యని అన్నారు. 2020 నుండి 2023 వరకు నాలుగు సార్లు నోటీసులు ఇచ్చిన ప్రాజెక్ట్ అథారిటీ పట్టించుకోలేదని తెలిపారు. అప్పుడు నిద్ర పోయినా బిఆర్ఎస్ ప్రభుత్వం వారి నాయకులు ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఈ విషయాలన్నీ ప్రజలకి తెలియదు అన్నట్టుగా వేసవిలో నీటి కొరత వస్తే కేసీఆర్ గుర్తుకొస్తాడు ప్రజలకు అని అనడం సిగ్గుచేటు అని విమర్శించారు. పిల్లర్స్ కొంగడం వల్ల మేడిగడ్డ తో పాటు దిగువ ఉన్న బ్యారేజీలో నీళ్ళు నిల్వ చేసే వీలు లేనందున ఈ వేసవికాలంలో అక్కడ ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉండదని అన్నారు. అయితే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదానికి నీళ్లు లేనప్పుడు తప్పకుండా ప్రజలకు కేసీఆర్ గుర్తు వస్తాడని సింద శ్రీకాంత్ విమర్శించారు. ఇకనైనా ఈ చౌకబారు రాజకీయాలు మాని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా వ్యవహరించాలని ఆయన అన్నారు.

# గీతా జ్ఞాన యజ్ఞం ప్రారంభం



అల్వాల్ మేజర్ న్యూస్ :టెంపుల్ అల్వాల్ లోని శ్రీ బాలాజీ వెంకటే శ్వర స్వామి దేవాలయంలో గురువారం శ్రీమత్ గీతా జ్ఞాన యజ్ఞము, శ్రీమత్ భాగవత కథ సప్తహం కార్యక్రమాలు ప్రారంభ మైనాయి.నేటి నుంచి ప్రతిరోజు ఈ కార్యక్రమా లు మార్చి 7 వ తేది వరకు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపా రు.ఈ కార్యక్రమానికి అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరై,సహస్ర పురుష సూక్త యుక్త శ్రీ మద్భగవద్గీత జ్ఞాన యజ్ఞంలో పాల్గొని, పూజలు చేశారు. ఏకాదశి తో మొదలై మార్చి 7వ తేదీన జరగనున్న రుక్మిణి కళ్యాణంతో ఈ కార్యక్ర మం పరిపూర్ణమవుతుం దని నిర్వాహకులు తెలి పారు. ఈ మహా క్రతువు లోక కళ్యాణం కోసం జరువుతున్నట్లు శ్రీ బాలా జీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, భగవద్గీత భక్త సమాజం, అల్వాల్ బ్రాహ్మణ సంఘం, అల్వా ల్ వైశ్య సంఘం, అల్వాల్ సీనియ ర్ సిటిజన్స్ అసో సియేషన్, రామాంజనేయ ట్రస్ట్ అల్వాల్ వారు తెలిపారు. ఈ మహా క్రతువులో శాస్త్రుల రఘురాం శర్మ, పెద్ది రమేష్, ప్రవీణ్, బ్రహ్మ చారి, పద్మాచారి, శ్రీనివా స్, లింగారెడ్డి, రాంబాబు, నాయకులు మల్లేష్ గౌడ్, వివిన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# దీవెనలు



సిటీ సెంట్రల్ లైబ్రరీ ఉద్యోగి తోట ఉమా – అంజిబాబు కుమారుడు నరేష్ – మోహనకుమారి ల వివాహానికి గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు హాజరయ్యారు. **–ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# అందుబాటులో ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా

## కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృాఎషి చేస్తున్నామని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు, కాలనీ వాసులు శంభీపూర్ లోని కార్యాలయంలో బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నేటి నుండి 3వ తేదీ వరకు డి.పోచంపల్లి గ్రామం 10వ వార్డులో జరగబోయే శ్రీశ్రీశ్రీ హరిహర క్షేత్ర విగ్రహ ప్రతిష్టా, ధ్వజ స్థంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు బొంగునురి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. అనంతరం మార్చ్ నెల 4వ తేదీన నాగులూర్ గ్రామంలో శివ స్వాముల మహా పడి పూజా అలాగే 14వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనాలని గురుస్వామి బిక్షపతి క్రిష్ణను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు : గోపీనాథ్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గోపినాథ్ యాదవ్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గురువారం టాకింగ్ బ్రిక్స్ ఆవరణలో చేపట్టిన రక్త శిబిరాన్ని ఫౌండేషన్ చైర్మన్ దుర్గాదేవి , మేనేజింగ్ డైరెక్టర్ గోపినాథ్ యాదవ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్ వారు ఆదుకోవడంలో ముందుంటుందని అన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో అనాధలైన వృాఎద్ధులు.. చిన్నారులకు చేయూతనందిస్తామని తెలిపారు. నిరుపేద క్రీడాకారులకు మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అదేవిధంగా వైద్యశాలల్లో రోగులకు సహాయాన్ని అందిస్తామని అన్నారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వుస్తెమెట్టలు సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ రోజు చేపట్టిన రక్తదాన శిబిరంలో 70 మంది రక్తదానం చేయగా ఈ రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీకి అందించడం జరిగిందని తెలిపారు.

# 5 నుంచి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

## సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు ఈనెల 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కొనసాగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ పత్రికలు, టీవీ న్యూస్ చానళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు మరోసారి సభ్యత్వ నమోదు చేపట్టాలని ఇటీవల జరిగిన సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్ణయించిందని, ఈ మేరకు వారం రోజుల పాటు సభ్యత్వ నమోదు ఉంటుందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల్లో పని చేస్తున్న జర్నలిస్టులు స్థానికంగా కనీసం ఐదేళ్లు పనిచేసిన సర్వీస్ ఆధారాలతో పాటు ప్రస్తుతం జర్నలిస్టుగా పని చేస్తున్నట్లు ధృాఎవీకరణ పత్రం (ఐడీ కార్డు, అక్రెడిటేషన్ కార్డు లేదా సంస్థ నుంచి అపాయింట్మెంట్ లెటర్) తో పాటు స్థానిక నివాస ధృాఎవీకరణ (ఆధార్ కార్డు లేదా గ్యాస్ బిల్, కరెంట్ బిల్లు), రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలని వారు సూచించారు. వీటితో పాటు "ది గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ" లేదా " " పేరిట రూ.1050 బ్యాంకు డిమాండ్ డ్రాఫ్ట్(డీడీ) తీసి దరఖాస్తు ఫారానికి జత చేయాలని కోరారు. దరఖాస్తు ఫారాలు వనస్థలిపురంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి దగ్గరలో ఉన్న టీవీ కాలనీ ఫేస్ 4, ప్లాట్ నెంబర్ 198లో గల సొసైటీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు లభిస్తాయని, అర్హులైన జర్నలిస్టులు సభ్యత్వానికి కావలసిన సర్వీస్ ఆధారాలు, డీడీ తీసుకుని వచ్చి దరఖాస్తు నింపి సమర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 9100933723, 9393353519 లను సంప్రదించాలని కోరారు.

# కొత్తగా 10 షోరూములను ప్రారంభించనున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

## - ప్రపంచ వ్యాప్తంగా షోరూముల సంఖ్యను 350కి చేర్చాలని లక్ష్యం

MALABAR
GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ పది కొత్త షోరూములను ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమాజిగూడ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి నెల చివరి వరకు షోరూముల సంఖ్యను మూడు వందల యాభైకి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని ఆరవ అతిపెద్ద ఆభరణాల సంస్థగా గుర్తింపు పొందడమే కాకుండా, డెలాయిట్ లగ్జరీ గూడ్స్ గ్లోబల్ ర్యాంకింగ్లో 19వ స్థానంలో ఉందన్నారు. మీడియాకు జారీచేసిన ఓ ప్రకటనలో మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎంపి అహమ్మద్ మాట్లాడుతూ మేక్ ఇన్ ఇండియా మార్కెట్ టు ది వరల్డ్ అనే చొరవను ప్రవేశ పెట్టడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గొప్ప పురోగతిని సాధించాము అని పేర్కొన్నారు. ప్రస్తుతం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఉనికి ఉన్న దేశాలతో పాటు న్యూజిలాండ్, ఈజిప్ట్, టర్కీ మరియు దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో కొత్త షోరూములు ప్రారంభించడం ద్వారా అంతర్జాతీయంగా తమ విస్తరణను మరింతగా పెంచుకుంటోందన్నారు. కొత్తగా ఉద్యోగ అవకాశాలను సృాఎష్టించడం మరియు అద్భుతమైన పని వాతావరణాన్ని కల్పించడం వంటి అంశాల్లో మలబార్ గ్రూప్ ప్రసిద్ధి చెందిందన్నారు.

# మాతృమూర్తికి నిరాజనం

## స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో విషాదఛాయలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ స్వతంత్ర సమరయోధులు అమరయ్య శెట్టి కోడలు, ప్రముఖ గాంధీయవాది వుట్ల రామలింగస్వామి సతీమణి,సోషల్ వర్కర్ వుట్టా రామకృాఎష్ణ తల్లి వుట్టా వీరలక్ష్మి(90) మృాఎతి పట్ల తెలుగు రాష్ట్రాల్లో పలువురు సంతాపం తెలువుతున్నారు. మామ, భర్త ఆశయాలు సాధనకు ఆమె పరితపించేవారు. చివరివరకు ఆమె భర్త అడుగుజాడల్లో కాంగ్రెస్ వాదిగానే మిగిలిపోయారు. వుట్టా వీరలక్ష్మి (90) అనారోగ్యం తో స్వర్గస్థులవ్వడం తో స్వాతంత్ర సమరయోధుల కుటుంబం కి చెందిన రామకృాఎష్ణ తో, వారి కుటుంబ సభ్యులతో పరిచయం ఉన్న అనేకమంది రెండు రాష్ట్రాలనుంచి అంజలి ఘటిస్తున్నారు. వీరలక్ష్మి కి బ్రతికివున్న వారిలో 8 మంది సంతానం ఉన్నారు, వీరిలో ముగ్గురు ఆడపిల్లలు, 5 మంది మగపిల్లలు. వీరందరూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా లో గల మడుగుల అనే చారిత్రాత్మిక గ్రామం లో నివసిస్తున్నారు. వీరలక్ష్మి 8వ సంతానమే సోషల్ వర్కర్ వుట్టా రామకృాఎష్ణ. ఉద్యోగ రీత్యా రామకృాఎష్ణ హైదరాబాద్ లో ఉంటూ గత 20 ఏళ్లగా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ హైదరాబాద్ విశేష స్థానం సంపాదించారు. రామకృాఎష్ణ చేసే ఏ కార్యక్రమం కి అయిన అమ్మ ఆశీస్సులే తోడు అని ప్రతి ఒక్కరికి తెలుసు. అమ్మని అమితంగా ఆరాధించే రామకృాఎష్ణ కి అమ్మ దూరం కావడం అత్యంత భాధాకరంగా పలువురు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి అనేక మంది రాజకీయ, సామాజిక, వ్యాపార రంగ ప్రముఖులు, పలువురు అధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, సీని ప్రముఖులు రామకృాఎష్ణ కి, వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు

# తార్నాక, కిమ్టీ కాలనీలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిప్యూటీ మేయర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ఈరోజు తార్నాక, కిమ్టీ కాలనీ లో ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది, విషయం తెలుసుకున డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోతె శోభన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే అగ్నిమాపక సిబ్బంది ని పిలుపించడం జరిగింది. అగ్నిమపాక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదువులోకి తెచ్చారు ...క్షణాల మీద వ్యాపించిన మంటలతో కాలనీ వాసులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు అని, ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది అని చేపారు , షాట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగి ఉండొచ్చని చేపారు. అయితే ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం సంభవించినట్లు పెర్కోనారు, అలాగే తహశీల్దార్ తో మాట్లాడి వారికి ప్రభుత్వం తరవున తగిన ఎక్స్గ్రేషియా వచ్చేలా చూడాలని ఆదేశించారు.



కూకట్ పల్లి నియోజ కవర్గం ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ఆహ్వానం మేరకు బేగంపే ట్ ప్యాలస్ లో మేనకో డలు వైష్ణవి సంపత్ ల వివాహ మహోత్సవానికి హాజరై వధువరులకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృాఎష్ణ రాజవుత్, మేకల రమేష్, మహేష్ యాదవ్, కుక్కల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, టోచర్, నర్సింగ్ రావు, బేగంపేట్ రమేష్, జైపాల్, నరసింహ యాదవ్, ఎండీ పార్వేజ్, అక్తర్, జాన్ అబ్రహం, కుక్కల రాజు ముదిరాజ్, సూరజ్ తివారి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ గోవింద్ గౌడ్, రాము, పవన్, జిబిన్, యూత్ ప్రెసిడెంట్ భరత్, రేణుక, మారుతి, షాలిని, అరుణ్ గౌడ్, సురేష్ మరియు పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

# క్లైమెట్ ఇంపాక్ట్‌ను అందించనున్న ఎంఐఎఫ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: పన్నెండు స్టార్టప్‌లు కలసి వినూత్నమైన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల నిర్వహణ పరిష్కారాలను కొత్త వ్యాపార నమూనాలుగా మార్చాయి. గత 12 నెలల్లో ఏకంగా 124,360 టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను ఆదా చేశాయి. ఈ స్టార్టప్‌లు జనవరి 2023లో 'ఇన్నోవేషన్ ఇన్ ప్లాస్టిక్స్: ది పొటెన్షియల్ అండ్ పాసిబిలిటీస్' ప్లేబుక్లో ప్రదర్శించబడిన మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్లాస్టిక్ పోర్ట్ ఫోలియోలో భాగం. ఎంఐఎఫ్ దీనిని, ఇతర డేటా పాయింట్లను ప్లాస్టిక్ ప్రోగ్రామ్ రౌండప్ 2023-24లో విడుదల చేసింది. ఇది ఒక రోజంతా జరిగే కార్యక్రమం ఇక్కడ జరుగుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ విలువ గొలుసులో ఎంఐఎఫ్ కేంద్రీకృత జోక్యం ప్రభావాన్ని ఈ స్టాక్-టేకింగ్ సమీక్షించింది. ఇది ప్లాస్టిక్ సమస్యను పరిష్కరించడానికి ఆవిష్కర్తలకు అవకాశాలను అందిస్తుంది.

ఎంఐఎఫ్ ప్లేబుక్ ప్రకారం, భారతదేశ ప్లాస్టిక్ వినియోగం పెరుగుదల ఆందోళనకరంగా ఉంది. 2016-17లో 14 మిలియన్ టన్నుల నుండి 2019-20లో 20 మిలియన్ టన్నులకు పెరిగింది. అదే సమయంలో, ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి కూడా రెండింతలు పెరిగింది. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఏటా 3.4 మి లియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నప్పటికీ, భారతదేశం కేవలం 30% మాత్రమే రీసైకిల్ చేస్తోంది. ఈ నేపథ్యంలో, ప్లాస్టిక్ వ్యర్థాల సవాలును పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడం లో ఎంఐఎఫ్ మద్దతు ఉన్న స్టార్టప్‌లు ఎలా గణనీయమైన పురోగతి సాధించాయో తెలుసుకోవడం ఆశ్చర్య దాయకంగా ఉంటుంది. మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు హర్ష్ మారివాలా మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ఇన్నోవేషన్ ప్రయాణంలో ఎంఐఎఫ్ ముందంజలో ఉంది. వినూత్నత పట్ల మా నిబద్ధత స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక సవాళ్లను గుర్తించడానికి, పరిష్కరించేందుకు మమ్మల్ని నడిపిస్తోంది. ప్లాస్టిక్ సమస్యను పరిష్కరిం చడంలో మనం ముందుకు సాగుతున్నప్పుడు ఈ చొరవ భారతదేశానికి గేమ్-ఛేంజర్గా ఉంటుంది. వాస్త వానికి, పెట్టుబడికి మించిన నిర్వహణ వాతావరణాన్ని అందించడం ద్వారా, ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా అందించడానికి వీలుగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కోసం ఒక నమూనాను రూపొందించ గల మని నేను నమ్ముతు న్నాను అని అన్నారు.

## కొండా విశ్వేశ్వర రెడ్డి చేతుల మీదుగా మోమిన్ పేట వింటేజ్ సెంట్రల్ స్కూల్‌లో సైన్స్ ఫేర్ ప్రారంభం





హైదరాబాద్, మేజర్ న్యూస్:వికారాబాద్ జిల్లా మోమీన్ పేట వింటేజ్ సెంట్రల్ స్కూల్‌లో సైన్స్ ఫేర్ కు ముఖ్య అతిథి గా విచ్చేసిన చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల చదువుతో పాటు ఆరోగ్యం మరియు పరిశుభ్రత చాలా ముఖ్యం అని అన్నారు. ప్రతి యొక్క విద్యార్థి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. భారతదేశంలో విద్యా రంగం అభివృద్ధి చెందాలంటే ప్రధాన మంత్రి మోడి వల్లనే సాధ్యం అవు తుందని అన్నారు. కాబట్టి ఈసారి మోడి ని గెలిపించుకునే బాధ్యత మ నందరిపై ఉన్నదనీ తెలిపారు. ఈ సందర్భంగా మోమీన్ పేట లోని ప్రభుత్వ పాఠశాలలో పలువురు ప్రతిభ కనబరిచినవిద్యార్థులకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ తరవున స్కాలర్‌షిప్ లను అందజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ కరెస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి, శ్రీమతి అనిత శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్మల్లికార్జున్, మాజీ ఉపాధ్యాయుడు మల్లయ్య, ఉపాధ్యాయులుతో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మన యాత్రి యాప్ ప్రారంభం

▶▶ తొలిసారిగా నగరంలో జీరో-కమీషన్ ఆధారిత ఆటో, క్యాబ్ యాప్ ▶▶ డ్రైవర్లను శక్తివంతం చేయడం, నగర ప్రయాణాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా హైదరాబాద్ సొంత మొబిలిటీ యాప్ ▶▶ 25వేల మందికి పైగా డ్రైవర్లతో హైదరాబాద్ రవాణా మరింత సుఖవంతం

హైదరాబాద్,మేజర్ న్యూస్ : నగరంలోని జనాభా అవసరాలకు తగినట్లు సామాజిక ప్రభావం చూపేలా మనయాత్రి యాప్ సాంకేతికతను ఎలా ఉపయోగించుకుంటుందో టీ హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాసరావు చెప్పారు. ఆటోలు, క్యాబ్ ల కోసం హైదరాబాద్ సొంత కమ్యూనిటీ ఆధారిత బుకింగ్ యాప్ 'మన యాత్రి'ని గురువారం టి హబ్లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ప్రతినిధులు, డ్రైవర్ల యూనియన్ల సభ్యులు, సాంకేతిక నిపుణులు పలువురు పాల్గొన్నారు. ఓఎన్డీసీ నెట్ వర్క్ లో భాగమైన ఈ యాప్ కు బెంగళూరులోని నమ్మ యాత్ర విజయం సాధించిన స్ఫూర్తితో టీ-హబ్ లోని హైదరాబాద్ బృందం నుంచి ఇన్ పుట్స్, సపోర్ట్ తో అదే సంస్థ ఈ యాప్ ను రూపొందించింది. హైదరాబాద్ ప్రజలకు సరసమైన,సౌకర్యవంత మైన రవాణాను అందించడంతో పాటు డ్రైవర్ల సంపాదనను మరింతగా పెంచడానికి సాధికారత కల్పించడం ద్వారా హైదరాబాద్ నగర రవాణాలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని మన యాత్రి యాప్ లక్ష్యంగా పెట్టుకుంది. టీజీపీడబ్ల్యు యూనియన్ అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ మన యాత్రి బృందా నికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది గిగ్ వర్క్ సరికొత్త ప్రమాణాలను ఏర్పరుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ రవాణా కమిషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ, నగరంలోని డ్రైవర్లకు ఒక సంతోషకరమైన వాతావరణాన్ని ఏర్పరచాల్సిన అవసరం ఉందన్నారు. సమాజాన్ని, ప్రభుత్వాన్ని, బజారును ఒకేతాటి మీదకు తెచ్చి ప్రజల రవాణా అవసరాలు తీరుస్తున్నందుకు మనయాత్రిని ఐఎస్బీ డీన్ మదన్ పిల్లుట్ల అభినందించారు. ఓఎన్డీసీ (ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్)లో భాగమైన మన యాత్రి జస్పే టెక్నాలజీస్ నిర్మించిన నమ్మ యాత్రి మొబిలిటీ యాప్స్ కుటుంబానికి చెందినది. ఈ యాప్ల ద్వారా 2.1 లక్షల మందికి పైగా డ్రైవర్లు, 50 లక్షల మందికిపైగా కస్టమర్లకు 2.7 కోట్ల ట్రిప్పులతో సేవలు అందించారు. డ్రైవర్లు ఇప్పటి వరకు రూ.420 కోట్లకు పైగా కమీషన్ ఇవ్వక్కర్లేకుండా సంపాదించారు. మన యాత్రి కుటుంబవు అత్యుత్తమ యాప్ లను తీసుకొచ్చి హైదరాబాద్ ప్రజల అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసేందుకు టీ-హబ్ తో కలిసి పనిచేస్తోంది. ఈ యాప్ స్పెషల్ జోన్ పికప్ లు, ఫస్ట్, లాస్ట్ మైల్ కనెక్టివిటీ కోసం మెరుగైన వినియోగదారు అనుభవాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా ఓఎన్డీసీ సీఈఓ టి. కోషి మాట్లాడుతూ,హైదరాబాద్ సంస్కృతి, ఇక్కడి సాకేంతిక నిపుణులకు మన యాత్రి సరిగ్గా సరిపోతుంది. దీనికి మద్దతు ఇస్తున్నందుకు మేమెంతో ఆనందిస్తున్నాం. ఇది సమీకృత డిజిటల్ ఆర్థికవ్యవస్థకు దోహదపడుతుంది. ఓఎన్డీసీ నెట్వర్క్ ఉన్న మనయాత్రి నగర రవాణా వ్యవస్థను సమూలంగా మార్చడంలో ఓపెన్ నెట్వర్కుల శక్తికి ఉదాహరణగానిలుస్తుంది అన్నారు. జస్ పే సంస్థలో చీఫ్ గ్రోత్ ఆఫీసర్ ఎంఎస్ షాన్ మాట్లాడుతూ, మనయాత్రి అనేది కేవలం ఒక యాప్ మాత్రమే కాదు. ఇది హైదరాబాదీ డ్రైవర్లు, పౌరుల జీవితాలను మెరుగుపరిచే ఒక ఉద్యమం. టెక్నాలజీని వాడుకోవడం ద్వారా హైదరాబాద్ రవాణాను మరింత సమర్థంగా చేయడమే మా లక్ష్యం అన్నారు. మనయాత్రి ఇప్పటికే హైదరాబాద్లో 25వేల మందికి పైగా డ్రైవర్లను చేర్చుకుంది. మరో లక్ష మందిని రాబోయే మూడు నెలల్లో చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పూర్తిగా స్థానిక యాప్ కావడంతో డ్రైవర్లకు అధిక సంపాదన, గౌరవం, స్వేచ్ఛ లభిస్తాయి. హైదరాబాద్ రవాణా వ్యవస్థను నిరంతరాయంగా, సమర్థంగా, తయారు చేయడానికి ఇది కట్టుబడి ఉంటుంది. ఇది పౌరుల రవాణా అనుభవాన్ని పెంచుతుంది. ఇది కేవలం ప్రాంతాలను కలపడమే కాదు.. ప్రజలనూ కలుపుతుంది. సమాజ బంధాలను పెంపొందిస్తుంది.



## లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ విజయం ఖాయం

- బీజేపీకి ఒంటరిగా 370 సీట్లు పక్కా - తెలంగాణాలోని 17 సీట్లు బీజేపీకే.. - మూడోసారి మోడీనే ప్రధానమంత్రి



హైదరాబాద్, మేజర్ న్యూస్: లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం ఖాయమని, వరుసగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అవుతారని భారతీయ జనతా పార్టీ ఉమెన్ పాలసీస్, రీసెర్చ్ ఇన్చార్జ్, (2019లోక్‌సభ ఎన్నికలలో నేషనల్ మేనిఫెస్టో కమిటీ సభ్యురాలు) కరుణా గోపాల్ వర్తకవి తెలిపారు. బీజేపీకి ఒంటరిగా 370 సీట్లు వస్తాయన్నారు. ఎన్డీఏకు 400 లోక్‌సభ స్థానాలు దాటుతాయన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణాలో మొత్తం 17 సీట్లు గెలుస్తామన్నారు. జాతీయ వృద్ధికి అనుగుణంగా రాష్ట్రం సజావుగా హైవేలు, మెట్రోలు, విమానాశ్రయాలు, ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, సుపరిపాలన,భీమా, జీవన నాణ్యత తదితర మౌలిక సదుపాయాలను పొందవచ్చన్నారు. జాతీయ పథకాలన్నీ సజావుగా అమలవుతాయని ఉద్ఘాటించారు.

## సైన్స్ దినోత్సవం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : డ్రీమ్స్ కిడ్స్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ వేణు గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# స్పిరిట్జ్ అచీవర్స్ అవార్డులను సొంతం చేసుకున్న అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : బ్రూలకు ప్రసిద్ధి చెందిన ప్రముఖ బ్రూయింగ్ కంపెనీ, అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, 10వ ఎడిషన్ స్పిరిట్జ్ కాన్క్లేవ్, అచీవర్స్ అవార్డ్స్ సాధించామని వెల్లడించింది. లిక్విడ్ టేస్టింగ్ కోసం ఫ్లయింగ్ మంకీ గోల్డ్ను పొందితే , ప్యాకేజింగ్ కోసం సిల్వర్ను బ్లాక్బస్టర్ అల్ట్రా లాగర్ పొందింది. ఎబిసిఎల్ యొక్క పోర్ట్ఫోలియోకి తాజా జోడింపు, ఫ్లయింగ్ మంకీ. లిక్విడ్ టేస్టింగ్ కోసం ఇది గోల్డ్ అవార్డు పొందటంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. సూక్ష్మ అంశాలను సైతం ఖచ్చితమైన శ్రద్ధతో తీర్చిదిద్దటంతో పాటుగా అత్యుత్తమ పదార్థాలను మాత్రమే ఉపయోగించి రూపొందించబడిన ఫ్లయింగ్ మంకీ అసమానమైన రుచి అనుభవాన్ని అందిస్తుంది. దీని సంక్లిష్టమైన రుచి ఔత్సాహికులు మరియు వ్యసనపరుల నుండి విస్తృతమైన ప్రశంసలను పొందింది. బ్లాక్బస్టర్ అల్ట్రా లాగర్, ఎబిసిఎల్ యొక్క మరొక అద్భుతమైన సృష్టి, ప్యాకేజింగ్ కోసం ఇది సిల్వర్ అవార్డును గెలుచుకుంది. దాని ఐకానిక్ బ్రాండింగ్ మరియు వినూత్న ప్యాకేజింగ్ డిజైన్ కోసం వేడుక చేస్తున్న , బ్లాక్ బస్టర్ అల్ట్రా లాగర్ చూడగానే ఆకట్టుకునేలా ఉండటం తో వినియోగదారులను ఆకర్షిస్తుంది. దీని ప్యాకేజింగ్ మద్యపాన అనుభవాన్ని మెరుగుపరచడమే కాకుండా సృజనాత్మకత మరియు నైపుణ్యం పట్ల ఎబిసిఎల్ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేంద్ర తాయా మాట్లాడుతూ, స్పిరిట్జ్ అవార్డ్స్లో ఇటువంటి ప్రతిష్ఠాత్మకమైన ప్రశంసలు అందుకోవడం నిజంగా గౌరవంగా భావిస్తున్నాము. ఈ అవార్డులు మా టీమ్కు బ్రూయింగ్ ఎక్సలెన్స్లో ఉన్న అచంచలమైన అంకితభావాన్ని మరియు ప్రతి సిప్ తో అసాధారణమైన నాణ్యతను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి. బ్రూయింగ్ ల్యాండ్స్కేప్లో శ్రేష్ఠత మరియు ఆవిష్కరణలతో కూడిన ఈ ప్రయాణాన్ని కొనసాగించడానికి మేము ఎదురుచూస్తున్నాము, ఎల్లప్పుడూ అంచనాలను అధిగమించడానికి ప్రయత్నిస్తాము. నాణ్యత, వినూత్నమైన బ్రూలు, ప్యాకేజింగ్ డిజైన్ మరియు గొప్ప అనుభవానికి సంబంధించిన కొత్త ప్రమాణాలను నిర్దేశించనున్నాము. అని అన్నారు .

# మంచినీటి కోసం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గంలోని బోలకపూర్ డివిజన్లో ముషీరాబాద్ పీఎస్ పక్కన మూడు కోట్ల ఆరు లక్షల వ్యయంతో మంచినీటి పైపులైన్ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ , స్థానిక డివిజన్ కార్పొరేటర్ గౌసుద్దీన్, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వైసీను, ముషీరాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, మహ్మద్ అలీ, శంకర్ గౌడ్, శివ ముదిరాజ్, శ్రీధర్ చారి, ముచ్చ కుర్తి ప్రభాకర్, ఆర్ శ్రీనివాస్, మక్బూల్, జబ్బార్, దీన్ దయాల్ రెడ్డి, సదా ముదిరాజ్, నర్సింగ్ రావు, కే యం సాయి, శ్రీనివాస్, దస్తగిరి, వెంకటేష్, క్రిష్ణ, గోరఖ్నాథ్, ప్రవీణ్, ఉమారాణి, సంధ్యారాణి, స్రవంతి, మేరీ, జలమండలి అధికారులు మేనేజర్ రామకృష్ణ, డీజీఎం మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ వ్యవస్థాపకులకు 'వరల్డ్ ఐకాన్ 21' అవార్డు

## - ఈ గుర్తింపునకు ఎంపికైన మొదటి, ఏకైక భారతీయుడు డాక్టర్ జీఎన్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 29, 2024: ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావుకు 'వరల్డ్ ఐకాన్స్ 21' అవార్డు వరించింది. ఆసియా పసిఫిక్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీ (ఏపీజేవో) ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన పది మంది నేత్ర వైద్య నిపుణులలో ఒకరిగా గుర్తించింది. ఇండోనేషియాలోని బాలిలో జరిగిన 39వ ఆసియా పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తాల్మాలజీ (ఏపీఏవో) సమావేశంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావు, ప్రపంచంలో 23 మంది అత్యంత ప్రభావవంతమైన నేత్ర వైద్య నిపుణులకు 'వరల్డ్ ఐకాన్స్ 21' అవార్డుతో సత్కరించారు. 21వ శతాబ్దంలో నేత్ర సంరక్షణలో ఆయన అసాధారణమైన కృషికి ఈ సమూహంలో టాప్ 10లో నిలిచారు. ఇది ఆసియా పసిఫిక్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీ (ఏపీజేవో) ప్రారంభ అవార్డు. ఈ గుర్తింపునకు ఎంపికైన మొదటి, ఏకైక భారతీయుడు డాక్టర్ రావు. డాక్టర్ రావు ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (ఐఏపీబీ)కి మాజీ చైర్‌గా ఉండేవారు. ఈ పాత్రలో ఆయన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్వో)తో పాటు గ్లోబల్ విజన్ 2020 ది రైట్ టు సైట్‌కి నాయకత్వం వహించారు. అకాడమియా ఆప్తాల్మోలాజికా ఇంటర్నేషనల్స్ (ఏవోఐ) మాజీ అధ్యక్షులు. ఇది నేత్ర వైద్యంలో 80 మంది ప్రముఖ విద్యావేత్తల సమూహం.'ఆఫ్తాల్మాలజీ హాల్ ఆఫ్ ఫేమ్' లోకి ప్రవేశించడంతో సహా కెరీర్‌లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక గౌరవాలు అందుకున్నారు.





**ఎల్ వీ పీ ఈ ఐ గురించి ..** ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ 1987లో స్థాపించబడింది. అంధత్వ నివారణ కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం, సమగ్ర కంటి ఆరోగ్య సౌకర్యం. ఇన్స్టిట్యూట్ కార్యకలాపాలకు సంబంధించిన పది విభాగాలను కలిగి ఉంది. అవి క్లినికల్ సర్వీసెస్, ఎడ్యుకేషన్, రీసెర్చ్, విజన్ రిహాబిలిటేషన్, రూరల్ అండ్ కమ్యూనిటీ ఐ, ఆరోగ్యం, ఐ బ్యాంకింగ్, అడ్వకేసీ, పాలసీ ప్లానింగ్, కెపాసిటీ బిల్డింగ్, ఇన్నోవేషన్, ప్రోడక్ట్ డెవలప్‌మెంట్. ఎల్వీపీఈఐ ఐ కేర్ నెట్‌వర్క్ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్ణాటకలో 290 కేంద్రాలను కలిగి ఉంది. సమాజంలోని అన్ని వర్గాలకు సమానమైన, నాణ్యమైన కంటి సంరక్షణను అందించడం ఈ సంస్థ లక్ష్యం. ఈ సంస్థ ఐదు 'ఐ హెల్త్ పిరమిడ్' మోడల్.. గ్రామాల నుంచి నగరం వరకు అన్ని ప్రాంతాలను కవర్ చేస్తుంది. అందరికీ నాణ్యత, సమగ్రమైన – నివారణ, నివారణ, పునరావాసం – కంటి సంరక్షణను అందిస్తుంది. ఇది 36.89మిలియన్ల (3 కోట్ల 68 లక్షల మందికి) పైగా సేవలందించింది. ఇందులో 50 శాతానికి పైగా ఉచితంగా చేసింది. అవసరమైన సంరక్షణ అందిస్తుంది.

# వేసవిలో ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు లేకుండా చూడండి

## డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నగరంలో వచ్చే వేసవి కాలంలో ఎక్కడ కూడా మంచినీటి సమస్య లేకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి ఎద్దడిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ, సమన్వయం చేస్తూ, తగిన విధంగా అధికారులు పని చేయాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 28, 30వ డివిజన్ పరిధిలో రూ. 10లక్షల వ్యయంతో హెచ్ఎండబ్ల్యూఎస్, మెగా ఓఆర్ఆర్ ఫేస్ –2 వారు నూతనంగా చెప్పాడుతున్న పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పైప్ లైన్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గత కొద్ది రోజులుగా 28, 30 వ డివిజన్ లో ప్రజలకు మంజీరా నీటి సమస్య మెయిన్ లైన్ జామ్ అవడం వల్ల నూతనంగా పైప్ లైన్ పనులు చేపడుతున్నారు. దీనివల్ల ప్రజలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ లైన్ మెన్ లు సమరసింహారెడ్డి, మేకల బాలకృష్ణ, మునిసిపల్ ఇంజనీర్ రవి, కాంట్రాక్టర్ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నిబద్ధత.. క్రమశిక్షణ అవసరం.. కార్పొరేటర్ శ్రీనివాసరావు






కూకట్ పల్లి మేజర్ న్యూస్, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే నిబద్ధత క్రమశిక్షణ ఎంతో అవసరమని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో ప్రభుత్వ పాఠశాలలో శ్రీ అల్లూరి సీతారామరాజు గారి జ్ఞాపకార్థం క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 92 మందికి ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, పెన్నులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కుమార్ కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితానికి మూలస్తంభం లాంటిదని పట్టుదల క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# అమీర్ పేట మెట్రో స్టేషన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన ఆస్టర్ ప్రైమ్ ప్రైమ్ హాస్పిటల్

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ అమీర్ పేట వారు హైదరాబాద్ మెట్రో రైలుతో కలిసి అమీర్ పేట్ మెట్రో స్టేషన్ లో ఉన్న ఆస్టర్ క్లినిక్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం ప్రారంభమైన ఈ రక్తదాన శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రీజనల్ సీఈఓ కేటి దేవానంద్ హాస్టల్ డి ఎం హెల్త్ కేర్ వారితో కలిసి మురళీ వరదరాజన్, చీఫ్ స్ట్రేటజీ ఆఫీసర్, ఎల్ అండ్ టి మెట్రో రైల్ వారు ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన ఈ రక్తదాన శిబిరంలో సుమారు 50 మందికి పైగా దాతలు పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా సీఈఓ కేటీ దేవానంద్ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాలలో కల్లా మిన్నదని రక్తాన్ని దానం చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. ఎందరో రోగులు సరైన సమయంలో రక్తం అందక మరణిస్తుంటారని అలాంటి వారిని కాపాడడానికి రక్తదాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఇలాంటి మంచి కార్యక్రమాలను నిరంతరం ప్రోత్సహిస్తూ ఉంటుందని అందుకు సహకరించిన రక్తదాతలు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మురళీ వరదరాజన్, చీఫ్ స్ట్రేటజీ ఆఫీసర్, ఎల్ అండ్ టి మెట్రో రైల్ వారు మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రో రైలు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని తద్వారా సమాజానికి తన వంతు సహాయాన్ని అందించడంలో ముందంజలో ఉందని అన్నారు. ఈ కోవలోనే నేడు ఈ రక్తదాన శిబిరాన్ని అమీర్పేట్ స్టేషన్లో ఏర్పాటు చేశామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామని అందుకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో దేవానంద్ కెటి రీజనల్ సీఈవో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ ఆస్టర్ డిఎం హెల్త్ కేర్ మురళీ వరదరాజన్ చీఫ్ స్ట్రేటజీ ఆఫీసర్ ఎల్ అండ్ టి మెట్రో రైల్ వారితోపాటు ఆస్టర్ వాలంటీర్లకు చెందిన బ్లడ్ బ్యాంక్ ఉద్యోగులు అమీర్పేట్ మెట్రో స్టేషన్ కు చెందిన సిబ్బంది ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు




# డాక్టర్ సి. హెచ్. భద్ర రెడ్డికి వైద్య విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలకు గాను ఇండియన్ ఎచివర్స్ అవార్డు ప్రదానం



సోమాజిగూడ /మేజర్ న్యూస్: మల్లా రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ మరియు మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ సి. హెచ్. భద్ర రెడ్డి కి ఇండియన్ ఎచివర్స్ అవార్డు లభించడం చాలా ఆనందకరం గా ఉందని అయన ఆనందం వ్యక్తం చేశారు. వైద్య మరియు విద్య రంగంలో తను అందించిన అశేషమైన సేవలకు తనకు అవార్డు లభించిందనీ అయన తెలిపారు . మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ మల్లారెడ్డి హెల్త్ సిటీ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు విద్యనందిస్తూ అదేవిధంగా ఎంతోమందికి వైద్య సహకారాలు అందిస్తూ ఎనలేని సేవలు చేస్తూన్నట్లు తెలిపారు . ఈనెల 28న ఇంటర్ ఆక్టివ్ ఫోరం ఆన్ ఇండియన్ ఎకానమీ ద్వారా న్యూఢిల్లీలోని హయత్ రెజెన్సీ లో జరిగిన కార్యక్రమంలో యూనియన్ మినిస్టర్ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ నితిన్ గడ్కారీ గారి చేతుల మీదుగా అవార్డుని అందుకున్నట్లు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డు లను తనతో పాటు సినీ, క్రీడా రంగాలకు సంబం ధించిన ప్రముఖులకు అదేవిధంగా సామాజిక సేవ చేస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ్ ఖన్నా, పద్మభూషణ్ అవార్డు గ్రహీత సత్పాల్ సింగ్ లాంటి కొంతమంది ప్రముఖులు అవార్డును అందుకోవడం జరిగిందనీ వెల్లడించారు.

**IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST AT: HAYATHANGAR**

O.S. NO.103 of2024

Between:

Thatagiri Ramanamma, W/o Late Thatigiri Anjaiah, Aged about 62 years, Occ: Housewife, 2. Thatagiri Haribabu S/o Late T. Anjaiah, Aged about 32 years, Occ: Business, 3. Thatagiri Koteshwara Rao, S/o Late T. Anjaiah, Aged about 30 years, Occ: Business, 4. T. Aruna D/o LateT. Anjaiah,Aged about 28 years, Occ: House Wife, All are R/o H.No. 3-9-405/H/4, Street No. 1, Chinthalakunta, K.V Ranga Reddy , Telangana -500074, ….Plaintiff No. 1 to 4

AND

1.The Tahsildar, Abdullapurmet, R.R dist
2. All Concerned …..Defendants

NOTICE TO DEFENDANT NO.2

It is hereby informed to the Defendant No.2 that, Plaintiff has filed the suit for deceleration of Plaintiffs as the legal heirs of the late Sri Thatigiri Anjaiah S/o T. Venkateswarlu against Defendant No.1 and 2 on the file of Addl Junior Civil Judge , Ranga Reddy district, at Hayathnagar to declare Plaintiffs as the legal heirs of the Deceased Sri Thatigiri Anjaiah S/o T. Venkateswarlu with respect to suit scheduled property .

SCHEDULE OF PROPERTY

All that part and parcel of the open land Late Thatigiri Anjaiah s/o T. Venkateshwarlu was absolute owner and peace full possession of the open land plot no. 5. Admeasuring and area of 111 sq. Yards out of 222 Sq. Yards or its equivalent to 92.81 Sq. Mtrs out of 185.61 Sq.Mtrs in Sy. No.400,401 and 402 situated at Torrur Village previously Hayathangar Revenue Mandal, presently Abdullapurmet Revenue Mandal, Ranga Reddy Dis, under Torrur Gram Panchayath under Registration Sub District Vanasthalipuram and bounded by:NORTH,: Plotted Area, South:25 ft Wide Road, East :Plot No. 4, West : Plot No. 6.

The Hon'ble had directed to file paper publication in Suryaa daily newspapers. If any Defendant No.2 or any persons in the above matter are hereby informed that, they would appear in the court at 10.30 A.M on 05/03/2024 in the above court either through counsel or party-in-person, otherwise the Hon'ble court will decide the case on merits.

(BY ORDER OF THE COURT)

**P.BOSU BABU, DASAM VENKATA RAO, P.SHIVA KUMAR, K.PRANANK,**

Advocates, Office : Plot No.16, High Court Colony, anasthalipuram,Hyderabad, Mobile No.9948151860

# ప్రపంచ నగరాల సదస్సుకు జిహెచ్ఎంసి మేయర్‌కి ఆహ్వానం




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : సింగపూర్ లో 2024 జూన్ 2 నుండి 4 వరకు జరగనున్న 9వ ప్రపంచ నగరాల సదస్సు లో హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి ని పాల్గొనాల్సిందిగా సింగపూర్ కౌన్సిల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ గురువారం మేయర్ ను కలిసి ఆహ్వానించారు. నివాసయోగ్యమైన, స్థిరమైన నగర సవాళ్లను పరిష్కరించడానికి, ఇంటిగ్రేటెడ్ అర్బన్ సొల్యూష్యన్స్ పంచుకో వడానికి, కొత్త భాగస్వా మ్యాలను రూపొందిం చడానికి మేయర్లు, వ్యాపారవేత్తలు, పట్టణ నివుణులతో ఈ ప్రపంచ నగరాల సదస్సు() ఒక వేదిక గా ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. ఈ వేదికలో లివబుల్ అండ్ సస్టైనబుల్ సిటీ స్, రిజివేనేట్, రీ ఇన్వెంట్, రీ ఇమేజిన్ అంశాలపై మేయర్లు, బిజినెస్ లీడర్ లు, పట్టణ నివుణులతో స్మార్ట్, వునరుత్పత్తి నగరాలను సాధించడానికి గల అవకాశాలు, స్మార్ట్ సిటీ ల లక్ష్యసాధనకు సొల్యూష్యన్స్, ప్రస్తుతం భవిష్యత్తులో అందరికీ మంచి నగర జీవితాన్ని అందించడం పై చర్చించడం జరుగుతుందన్నారు. తమ ఆహ్వానాన్ని స్వీకరించి, సింగపూర్ కు వచ్చి నగరాలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్ది, సుస్థిరంగా ఎలా మార్చవచ్చన్న దాని పై అమూల్యమైన సందేశాన్ని, సలహాలు, సూచనలు ఇవ్వాలని మేయర్ ను కోరారు. ఈ సందర్భంగా మేయర్ వారితో మాట్లాడుతూ... హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృాఎద్ధిని వివరించారు. నగరాన్ని అత్యున్నత నగరంగా తీర్చిదిద్దడానికి కృాఎషి చేస్తున్నామని తెలిపారు. నగరంలో మౌలిక సదుపాయాలు సోషల్ ఎకనామిక్ పథకాల సిగ్నల్ ఫ్రీ నగరంగా అభివృాఎద్ధి చేసినట్లు మేయర్ వివరించారు. కార్యక్రమంలో వైస్ కౌన్సిల్ మిస్ నికొల్ చెన్ తదితరులు పాల్గొన్నారు

# బియ్యం మల్టీ బ్రాండ్ ప్యాకింగ్‌పై అనుమానం

## • పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటీ మాచన రఘునందన్

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఒకే రకమైన బియ్యంను వివిధ బ్రాండ్లు గా చేసి విక్రయిస్తున్న..ఆరోపణ పై మెసర్స్ మూల్ చంద్ జగన్నాద్ రైస్ ట్రేడర్స్ అనే బియ్యం వ్యాపార సంస్థ పై మైలార్ దేవ్ పల్లి ఠాణా లో కాపీ రైట్ చట్ట ప్రకారం కేసు నమోదు..చేసినట్టు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిటీ మాచన రఘునందన్ తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మైలార్ దేవ్ పల్లి ఠాణా లో ఈ మేరకు ఓ ఫిర్యాదు ను నమోదు చేసినట్టు వెల్లడించారు. బుధవారం నాడు మైలార్ దేవ్ పల్లి టాటా నగర్ లో జరిపిన సోదాల్లో మూల్ చంద్ జగన్నాద్ రైస్ ట్రేడర్స్ లో..నిల్వ ఉన్న బియ్యం ను పలు రకాల బ్రాండ్ల పేరిట ప్యాక్ చేసి మార్కెట్ కు తరలించడానికి సిద్ధంగా ఉండటం గమనిచామన్నారు. ఈ ప్యాకింగ్ పై అనుమానం వచ్చి సదరు బియ్యం ప్యాకింగ్ వ్యాపారం చేస్తున్న వీరేందర్ సింఘాల్ పై కేసు నమోదు చేయాల్సిందిగా ఫిర్యాదు చేసినట్టు రఘునందన్ స్పష్టం చేశారు. ఇలా ఒకే రకమైన బియ్యం ను వివిధ రకాల పేర్లతో బ్రాండెడ్ రైస్



గా ప్యాక్ చేసి వినియోగదారులను మభ్య పెడుతున్న వ్యాపారి పై చట్ట రీత్యా చర్య తీసుకోవాల్సింది గా ఫిర్యాదు లో కొరినట్టు రఘునందన్ వివరించారు.

# నాయి బ్రాహ్మణ సంక్షేమాన్ని అభివృద్ధి పరచుకోవాలి



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : నాయి బ్రాహ్మణ సంక్షేమాన్ని అభివృాఎద్ధి పరచుకోవాలని, వారి సంక్షేమానికి తన సహాయ సహకారాలు అందిస్తానని, ఎటువంటి సమస్యలున్న తన దృాఎష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఓం మణికంఠ నాయి సేవ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయి, వారి కార్యవర్గ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానందని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద నూతనంగా ఎన్నుకోబడిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఒకరికొకరు సహకరించుకుంటూ నాయి బ్రాహ్మణ సంక్షేమాన్ని అభివృాఎద్ధి పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విఎస్ఆర్ వెంకటేష్, మరియు జి. రవీందర్, యాదగిరి, అశోక్, మధు, నరసింహ, బాలేశ్వర్, కోటి, రమేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ఠ మహెూత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా మేజర్ న్యూస్.. చీర్యాల లక్ష్మి నృాఎసింహ స్వామి దేవస్థా నంలో శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ప్రతిష్ట మహోత్సవం లో ఐదవ రోజు స్వామి వారి ప్రతిష్ట మహో త్సవం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వీరికి ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారవు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి, వేదపండితులతో కలిసి పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. మొదట శ్రీ స్వామి వారి దర్శనమనంతరం చండీ హోమం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. స్వామి వారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్ర పటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### హాయత్ నగర్‌లో 30 వ బ్రాంచ్

# సియమ్ఆర్ వస్త్ర సముదాయం ప్రారంభం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్.,. ముఖ్యఅతిథి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన షాపింగ్ మాల్ లో సందడి చేసిన సినీ హీరోయిన్లు నా సామి రంగ ఫేమ్ ఆషిక రంగనాథ్, హనుమాన్ ఫేమ్ అమృాఎత అయ్యర్ లువస్త్ర రంగంలో సరసమైన ధరలతో పాటు నాణ్యమైన వస్త్రాలకు కేరాఫ్ గా సీఎంఆర్ నిలిచిందని ప్రముఖుల కితాబుషాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ఆఫర్లు ప్రకటిస్తారని నమ్మకంతో పోటెత్తిన వస్త్ర ప్రియ మహిళా మణులు.



# హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా హేమంత్ కేశవ్ పాటిల్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం జిల్లా కలెక్టరేట్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగాకల్సి కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతనంగా జిల్లా అదనపు కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేస్తున్న హేమంత్ కేశవ్ పాటిల్ బదిలీపై హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఎల్బీనగర్‌లో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా

- యదేచ్చగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్న వాసవి రియల్ ఎస్టేట్ - చట్టరీత్యా దర్యాప్తు కొనసాగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ - సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ లో వాసవి రియల్ ఎస్టేట్ సంస్థ కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు గురువారం నాడు సెక్రటేరియట్ లోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.సిరీస్ ఫార్మా సంస్థకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం 14 ఎకరాలు మాత్రమే కేటాయించిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మిగతా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్కడ హైరస్ బిల్డింగులు నిర్మిస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఎల్బీనగర్లోని సరూర్నగర్ మండల బహద్దూర్ గూడ సర్వేనెంబర్ 49 /13 భూములపై విచారణ జరిపించేందుకు ప్రత్యేకంగా అధికారుల బృఎందం ఒకటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని అందులో బీసీ స్టడీ సర్కిల్ భవనాలు నిర్మించాలని ఆ ఫిర్యాదులో ముఖ్యమంత్రిని కోరారుఅతి త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేసి వాసవి కబ్జా వ్యవహారాలపై. ఎల్బీనగర్ పేరును మాయం చేసే కుట్ర జరుగుతుందని ఈ విషయంపై అతి త్వరలో ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలచే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు చామకూర రాజు తెలిపారు.

## సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.ఆర్.పి.సికింద్రాబాద్ యూనిట్‌కు నూతన కార్యవర్గం ఏర్పాటు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆదేశాలమేరకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,జి.ఆర్.పి. సికింద్రాబాద్ యూనిట్‌కు ఎన్నికల అధికారిగా కె.ఆర్.రాజ్‌కుమార్,సహా ఎన్నికల అధికారిగా వైదిక్ శస్త్రను నియమితులు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనిట్ నూతన అధ్యక్షులుగా సి. దినేష్,ఉపాధ్యక్షులుగా ఎన్.భాస్కర్‌రావు, బి. నవీన్, ఎస్. నరహరి,కార్యదర్శిగా జి. శ్రీదేవి,సంయుక్త కార్యదర్శిగా అహ్మద్ అలీ, బాషా, సుస్మి జాదవ్,కోశాధికారిగా ఏ. సతీష్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా జె. అవినాష్ రాజ్,ఈ. సాయి రాఘవ,ఎల్.కె.ఎస్. సందీప్‌కుమార్,బి. సంగీతలందరికి ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా ఎన్నికల ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం నూతనంగా ఏర్పడిన యూనిట్ ప్రతినిధి బృందంకల్సి టి.ఎన్.జి.ఓ.యూనియన్ అధ్యక్షులు డా. ముజీబ్‌హుస్సేనీని,సభ్యులు కె.శ్రీనివాస్,నరేష్‌కుఆర్, ముఖీమ్ ఖురేషిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ కేంద్ర సంఘం సభ్యులు పర్వతాలు,జిల్లా ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్,జిల్లా యూనిట్ అధ్యక్షులు సిఐడి యూనిట్ అధ్యక్షులు ధన్‌రాజ్,ఈ.ఎన్.టి. ఆసుపత్రి యూనిట్




అధ్యక్షులు టి. రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన యూనిట్ సభ్యులందరికి ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు,రానున్న రోజుల్లో బంగారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరుతూ జిల్లా కార్యవర్గం ఇచ్చిన ప్రతి పిలుపుకు హాజరు కావాలని ఆయన కోరారు.

# వై.కె. డిజైనర్స్ ఫ్యాబ్రిక్ స్టూడియో ప్రారంభం

## ప్రముఖ యాంకర్ రవి, జబర్దస్త్ రాకింగ్ రాకేష్, సుజాత







హైదరాబాద్, మేజర్ న్యూస్: వై.కె. డిజైనర్ ఫ్యాబ్రిక్ స్టూడియో,ప్రతి ఒక్కరికీ ఆధునిక ఫ్యాషన్ నంచే విధంగా అందించాలి లక్ష్యంతో డిజైనర్ ఫ్యాబ్రిక్స్ కోసం ప్రత్యేకమైన షోరూమ్, జేఎన్టియూ మెట్రో స్టేషన్ సమీపంలోని హైదర్నగర్లో ప్రారంభించారు. యాంకర్ రవి మాట్లాడుతూ ఇప్పుడు ప్రతి ఒక్కరు డిజైనర్ దుస్తులు ఇష్టపడుతున్నారు, నేను ఎప్పుడు నుంచో వై.కె ఫ్యాబ్రిక్ స్టూడియో వారే డిజైన్ చేస్తున్నారు . మీకు నచ్చిన విధంగా మీ బడ్జెట్ లో మంచి డిజైన్ దుస్తులు వీరు మీకు అందిస్తారు అన్నారు.రాకింగ్ రాకేష్ మాట్లాడుతూ నాకు వై.కె ఫ్యాబ్రిక్ స్టూడియో బాగా తెలుసు వీళ్ళ దగ్గర అని విధాలా డిజైన్లు ఇక్కడ ఉన్నాయి అని తెలిపారు.డిజైనర్ల దుస్తులలో, ఫాబ్రిక్పై డిజైన్ వర్క్ ఫాబ్రిక్ కంటే విలువైనదిగా మారింది. వై.కె. ఫ్యాబ్రిక్లోని డిజైనర్ వస్త్రాలు ఎంబ్రాయిడరీ, అల్లడం, డైయింగ్, మిర్రర్ వర్క్ మొదలైన అనేక రకాల శైలులలో డిజైనర్ల నైపుణ్యంతో రూపొందించబడ్డాయి, వై.కె. డిజైనర్స్ ఫ్యాబ్రిక్ స్టూడియో ప్రతినిధులు యశ్వంత్, కౌశల్య చెప్పారు.వై.కె డిజైనర్లు ఫ్యాబ్రిక్ స్టూడియో వేలాది డిజైనర్ వస్త్రాలను నిల్వ చేస్తుంది, ఇవి కొత్త తరానికి ఇష్టమైనవిగా మారాయి. టెక్స్టైల్ ప్రియులు డిజైనర్ గార్మెంట్స్ పట్ల ఎక్కువ ఆకర్షితులవుతారు ఆసక్తిని కలిగి ఉంటారు.వై.కె డిజైనర్లు ఫ్యాబ్రిక్ స్టూడియో ప్రతి ఒక్కరికీ ఆధునిక ఫ్యాషన్లో విస్తృఎత ఎంపికలను అందించాలనే ఏకైక లక్ష్యంతో ప్రారంభించినట్లు స్టోర్ ప్రతినిధి తెలిపారు.పెళ్లిలు ఇతర శుభ కార్యక్రమాల కోసం ప్రజలలో డిజైనర్ దుస్తులకు చాలా సందడి డిమాండ్ ఉంది.

# స్వర విహారం..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చిగురాకుల ఊయలలో ..ఇది తీయని వెన్నెల రేయి..వినరో భాగ్యము విష్ణు కథా..తదితర 10 కి పైగా సినీగీతాలు గాయనీ గాయకులు ఆలపించారు.చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లో స్వర విహారం అధ్యక్షులు రామ్ ద్రోణమ్ రాజు ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది.రామ్ ద్రోణమ్ రాజు తో పాటు రమాదేవి /సీత గరిమెళ్ళ /పీ.అన్నపూర్ణ /వేలూరి రామకృష్ణారావు /విమల /ఆర్.లక్ష్మి – సినీ గీతాలను ఆలపించారు.సీహెచ్ త్రినాథ్ రావు డీ.నాగేందర్ చల్లా సౌభాగ్య లక్ష్మి అతిథులుగా హాజరయ్యారు.డాక్టర్ పీసీ ఆదిత్య మహాలక్ష్మి దంపతులను ఈ సందర్భంగా ఆత్మీయంగా సత్కరించారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు



నల్లకుంట, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా కె.శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం (పూర్వ ప్రెస్ క్లబ్) ప్రాంగణంలో శ్రీనివాస్ రెడ్డికి సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు, పెన్షన్ తదితర సమస్యల పరిష్కారానికి తన వంతు కృఎషి చేస్తానని వివరించారు.అంతకు ముందు జరిగిన సభ కార్యక్రమంలో శ్రీ నివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రయోజనాలను నెరవేర్చడంలో జర్నలిస్టులు ముందుండాలని హితవు చెప్పారు.

## టి.జి.ఓ.కేంద్ర సంఘం నూతన కార్యవర్గం ప్రతినిధులను సత్కరించిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.జి.ఓ.కేంద్ర సంఘంకు నూతనంగా ఏన్నుకోబడ్డ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, అసో సియేట్ ప్రెసిడెంట్ బి. శ్యామ్,కోశాధికారి ఉపేందర్ రెడ్డి,లను గురువారం తెలం గాణ రాష్ట్ర నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హసన్,కోశాధికారి కె.ధన్‌రాజ్,ఉపాధ్యక్షులు బి. రాజేందర్, పాపయ్య,ఏ. భరత్,జి. విజయ్‌కుమార్,జి.శ్రీనివాస్, నగర శాఖ అధ్యక్షలు పి. లక్ష్మణ్‌రావుల ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగాకల్సి వారికి పూలబోకే అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌లు మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులు రాష్ట్రంలో ఏదుర్కొంటున్న తమ సమస్యల పరిష్కారంలో తమవంతు సహకారం అందించాలని,ఆంధ్ర రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట నాల్గవ తరగతి ఉద్యోగులను తిరిగి తెలంగాణ రాష్ట్రానికి రప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో తగిన చొరవ తీసుకోవాలన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సంధర్భంగా గురువారం డివిజన్ లోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలకు తేనీటి విందు ఇచ్చారు.ఈ సంధర్భంగా పార్టీలో ఉన్న క్యాడర్ కు ఎల్లవేళలా తోడుగా ఉంటామని అందరం కలిసి పార్టీ అభివృఎద్ధికి కృఎషి చేద్దామని తెలిపారు.అనంతరం డివిజన్ లోని పలు కాలనీలో నుంచి బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో ఉద్యమ నాయకుడు నాగ్గిల బాల్ రెడ్డి, నాయకులు జండ్ల సత్తి రెడ్డి,పభ్రు గౌడ్,బత్తుల శ్రీకాంత్ యాదవ్,రాజు గౌడ్, చల్ల వీరేశం,బాల్ నర్సింహ,నర్సి రెడ్డి,గోపి,రమేష్,పండు ముదిరాజ్,శ్రీను,క్ష్మి నగర్ కాలనీ కి చెందిన 150 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీత రామ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సింగి రెడ్డి వెంకట్ రెడ్డి,అంజి రెడ్డి,గోపాల్, యాదగిరి, కె వి ఎల్ ఎన్ రావు,నాగరాజ్,ఆనంద్ రాజ్ గౌడ్, శ్రవణ్ కుమార్ గౌడ్,వంశీ, సర్ఫారజ్ ,ముస్టాక్, వెంకన్న గౌడ్,సంజయ్ గౌడ్,క్రాంతి,సాకేత్ గౌడ్,చరణ్, హిరాలల్ నాయక్ కార్యదర్శులు,మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర ముఠాను పట్టుకున్న నగర సి.సి.ఎస్. పోలీసులు

# రూ.3.5కోట్ల విలువైన కార్ల స్వాధీనం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దొంగిలించబడిన కార్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి,తెలిసిన వారికి అధిక ధరకు అమ్ముతున్న ఓ అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను నగర సి.సి.ఎస్.పోలీసులు పట్టుకుని వారివద్దనుంచి ఏకంగా సుమారు రూ.3.5కోట్ల విలువైన కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..... ఈనెల 28వ తేదిన స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్,సి.సి.ఎస్. సిబ్బందికల్సి బహదూర్‌పురా చౌరస్తావద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అదే సమయంలో ఐ-20 అనే నెంబర్ ప్లేట్‌లేని కారు పురానాపూల్ వైపు వెళ్ళుచుండగా, సి.సి.ఎస్. పోలీసులు అట్టి కారును ఆపివేసి డాక్యు మెంట్లు చూయించమనగా,డ్రైవర్ తప్పించుకునే ప్రయత్నం చేయగా, సి.సి.ఎస్. పోలీసులు చాకచక్యంగా ఏ-6 లవన్‌కుమార్ అనే నిందితుడిని పట్టుకుని విచారించగా,తనతోపాటు ఎ-2 షేఖ్ అబ్దుల్లా,ఏ-3 మహ్మద్ ఫెరోజ్,ఏ-4 షేఖ్ షాహిద్ అలీ, ఏ-5 గాంధీ శివకుమార్,ఏ-7 మహ్మద్ థౌసిఫ్‌లు ఉన్నారని,వీరంతా ఓలెక్స్‌లో నాలుగు చక్రాల వాహనాలను కొనుగోలు చేస్తుంటారు. ఇదిలా ఉండగా, ఏ-8 సోను,ఏ-9సైఫ్ అలీ ఖాన్,ఏ-10 సయీద్‌లకు ఏ-1 కార్తిక్‌కి ఫోన్‌చేసిన నాలుగు చక్రాల వాహనాలను దొంగిలిస్తున్నట్లు తగిన సమాచారం అందించారు. అట్టి వాహనాలను తక్కువ ధరకే విక్రయిస్తామంటూ తగిన ఆఫర్ ఇచ్చారు. అందుకు ఏ-1 కార్తీక్,ఏ-6 లవణ్‌కుమార్‌తోపాటు మిగతా నిందితులు దొంగిలించబడిన నాలుగు చక్రాల వాహనాలను వారివద్దనుంచి తక్కువ ధరకు కొనుగోలు చేయడానికి ఒక పథకాన్ని రచించి,వాటిని తమకు బాగా తెలిసిన వినియోగదారులకు అధిక ధరకు విక్రయించేవారు. ఇదిలా ఉండగా, ఈనెల 20వ తేదిన ఏ-1,ఏ-2,ఏ-3,ఏ-4,ఏ-5,ఏ-7లను పట్టుకుని జ్యూడిషియల్ కస్టడీకి పంపించారు. ఒలెక్స్ ద్వారా ఏ-8,ఏ-9,ఏ-10లు చేరుకుంది. ఢిల్లీలో దొంగిలించిన నాలుగు చక్రాల వాహనాలను కొనుగోలు చేశారు. ఈ దొంగల ముఠానుంచి సి.సి.ఎస్. పోలీసులు మొత్తం 12 బ్రాండ్ కొత్త కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును సి.సి.ఎస్. ఈ.ఓ.డబ్ల్యు. టీమ్-11 ఏ.సి.పి. జి. వేంకటేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ డి. బిక్షపతి,ఎస్.ఐ.లు రవికుమార్,నాగూర్ మీరా,హెచ్.సి.లు మహ్మద్ జియా,శ్రీశైలం, పి.సి.లు రవి, విక్రమ్,ఇమ్రాన్,టి.ఎన్.నరేష్‌బాబు, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, రఘు,మజ్హర్, ఫసీ, షాబాజ్‌లు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేధించారు.

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃకార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ గురువారం హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు. కార్వాన్ నియోజకవర్గంలో పెండింగ్‌లోనున్న రెగ్యూలరైజేషన్ ఆఫ్ నిజాం ఏరా మిలటరి క్వార్టర్స్ అండర్ జి.ఓ. నెం.118 వంటి సమస్యను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేకంగా కార్వాన్ ఏమ్మెల్యే విన్నవించారు.

## మునుముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సేవలో ఉంటూ ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ వారి మన్ననలు పొందుతూ, మునుముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ కు ఎమ్మెల్యే కేపీ వివేకానంద జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారి ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరువుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాం

చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 29) ః గ్రామాలాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నదని పామెన గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామంలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులను పామెన గ్రామ మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇప్పటికే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు గుర్తు చేశారు. గ్రామంలోని సమస్యలు తన దృష్టికి వస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ లోని కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు గురువారం డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విధ్యామారుతి కాలనీలో 14 లక్షల రూపాయలతో ,337 మీటర్ల పొడవుతో పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్య మారుతి కాలనీ ప్రెసిడెంట్ ముస్కు నర్సిరెడ్డి ,శంకరయ్య మల్లేష్ డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకటరెడ్డి. నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి .యాదగిరి. కె వి ఎల్ ఎన్ రావు. బొడిగె ప్రభు గౌడ్, బత్తుల శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్ గౌడ్ పాండు ముదిరాజ్. ముత్యాలు. నజీర్ .వెంకట్రెడ్డి. ముస్తాక్, ఈరాలాల్ నాయక్, కృాఎష్ణ, శ్రీను, విజయ, రామ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

★ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి

★ చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏనుగు జంగారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 29): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,ప్రజావాణీ కో ఆర్డినేటర్ జి.చిన్నారెడ్డి తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్‌లీడర్,టీపీసీసీ ప్రచారకమిటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఏనుగు జంగారెడ్డి ప్రణాళిక చిన్నారెడ్డిని మర్యాదపూర్వక కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతందని, ప్రజ లు ప్రభుత్వ పథకాలను స్వాగతిస్తున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మెజార్టీ సీట్లు సాధించేందుకు కృషి చేయాలని చూచించినట్లు జంగారెడ్డి తెలిపారు.

## సొంత నిధులతో వీధిదీపాలు ఏర్పాటు చేయించిన కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 5 వ వార్డు పలు కాలనీలలో వీధి దీపాలు వెలుగక అంధకారంలో స్థానిక ప్రజలు నివసిస్తున్నారని ఈ విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు కార్పొరేటర్ స్పందించి తన సొంత డబ్బులతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తన వార్డు పరిధిలో చాలా రోజుల నుంచి నూతన విద్యుత్ దీపాలు లేక పలు ఖాళీలు అంధ కారంలో ఉన్నాయని వెల్లడించారు. నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు పట్టించుకోకపోవడంతో తన సొంత నిధులతో వార్డు పరిధిలోని సాయిరాం ఎన్‌క్లేవ్ కాలనీలలో వీధిదీపాలను ఏర్పాటు చేయించాలని అన్నారు.

## కలిసి జీవిస్తాను అని తెసియజేసే బంధమే పెళ్లి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పెళ్లి అనేది మూడు ముళ్ళు ఏడూ అడుగులతో జీవితాన్ని ప్రారంభించి ఒకరినొకరు అర్ధం చేసుకుంటూ కష్ట సుఖాలను అనుభవిస్తూ, బరువు బాధ్యతలని గుర్తుచేస్తూ జీవితాంతం నీతో కలిసి జీవిస్తాను అని తెసియజేసే బంధమే పెళ్లి అని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిజాంపేట్ వాసులు దోసకంటి శ్రీను కుమారుడి వివాహ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, నవ దంపతులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్, సురేష్, రాజు, జంగయ్య, మహేష్, కుమార్, నరేష్, సురేష్,రమేష్, సంతు, గోపాల్, వెంకటేష్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు సుద్ధపల్లి మాజీ సర్పంచ్ ఆశీస్సులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన కొప్పుల అలివేలు, మల్లయ్యగౌడ్ దంపతుల కుమారుడు బాలకృష్ణగౌడ్, నవ్యల వివాహ కార్యక్రమాన్ని గురువారం కొల్కులపల్లి గేట్ సిద్ధాల దశరథం గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు పందుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# విద్యా తాత్విక దృక్పథాలను ప్రభుత్వాలు విస్మరించాయి

**● దేశంలో విద్యను చూసే కోణంలో లోపం ఉంది ● అప్రజాస్వామిక నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమించాలి ● ప్రొఫెసర్ కొండా నాగేశ్వరావు**



– హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ); విద్యా తాత్విక దృఎక్పథాలను ప్రభుత్వాలు విస్మరించాయని ప్రొఫెసర్ కొండా నాగేశ్వరావు అన్నారు. గురువారం పిడిఎస్ యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గడ్డం శ్యామ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు – నూతన ప్రభుత్వం అంశంపై మార్క్స్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కొండా నాగేశ్వర రావు హాజరై మాట్లాడారు...చైనా,రష్యా దేశాలు విద్యను మానవ వనరులను ఉత్పత్తి చేసే కేంద్రాలు చూస్తుంటే మనదేశంలోని ప్రభుత్వాలు విద్య తాత్విక దృఎక్పథాలు విస్మరించారని అన్నారు. దాంతో విద్యకు అనాధి నుంచి పాలకవర్గ పార్టీలు సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తూ, విద్యా కార్పొరేటీకరణను, ప్రైవేటీకరణను ప్రోత్సహించారని పేర్కొన్నారు. భౌతిక సమస్యలతో పాటు భావజాల వ్యాప్తి ఉద్యమాలు విస్తృఎతంగా నిర్వహించాలని అప్పుడే పాలకవర్గ పార్టీలు విద్యపై దృఎష్టి పెట్టే విధంగా వత్తిండి చేయొచ్చని తెలిపారు. అందులో భాగంగా అప్రజాస్వామిక నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమించాలని పిలువునిచ్చారు. టీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర్ మాట్లాడుతూ ... రాజకీయ పార్టీలు తమ ఓట్ల శాతంలో విద్యార్థులను లెక్కిస్తూ విద్యారంగాన్ని చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. విద్యా కార్పొరేటీకరణ మూలంగా పేద,మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం అవ్వుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆజాద్ , ఎస్ఎఫ్ఐ లెనిన్, ఎఐడిఎస్ఓ నితీష్, ఎస్ఎస్ఎఫ్ చార్వాకలు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం రాష్ట్రంలో అమలు చేయమని రేవంత్ సర్కార్ హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి సహకరించిన విద్యాశాఖ అధికారుల అవినీతిపై విచారణ జరిపించాలని కోరారు. విద్యార్థులందరికి ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని పేర్కొన్నారు. తమ డిమాండ్స్ సాధనకై ఐక్యంగా ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి శ్రీను, విద్యా నగర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గౌతం, ఆసిఫ్, ఓయూ నేత గణేష్,జిల్లా నాయకులు జి.గణేష్, పవన్, జేటంగి గణేష్, ప్రవలిక, షాబాన, మహేష్,చరణ్, గణేష్, సంపత్ తదితరుల పాల్గొన్నారు.

# శ్రీజగన్నాథ్ ద్వార్ ఖాకీ ఆఖాడా మఠ్ నూతన పీఠాధిపతిగా శ్రీ అమృత్‌దాస్ మహరాజ్ ఖాకీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బేగంబజార్ చుడిబజార్ మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీపంచ్ రామనందియా ఖాకీ ఆఖాడా శ్రీజగన్నాథ్ ద్వార్ నూతన మఠాధిపతిగా గురువారం శ్రీ జయదేవ్ ఖాకీ మహరాజ్ శిష్యులు శ్రీఅమృత్‌దాస్ ఖాకీ మహరాజ నూతన మఠాధిపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు అఖిల భారత ఖాకీ అఖాడా అధ్యక్షులు శ్రీమాన్ మహంత్ మోహన్‌దాస్ ఖాకీ మహరాజ్ సమక్షంలో శ్రీఅమృత్‌దాస్ ఖాకీ మహరాజ్ నూతన మఠాధిపతిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీమాన్ మహంత్ మోహన్‌దాస్ ఖాకీ మహరాజ్ ప్రత్యేకంగా నియామక పత్రాన్ని నూతన మఠాధిపతి శ్రీఅమృత్‌దాస్ ఖాకీ మహరాజ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దేశంలోని పలు రాష్ట్రాలనుంచి విచ్చేసిన పలువురు సాధు,సంతులు నూతన మఠాధిపతి శ్రీఅమృత్ దాస్ ఖాకీ మహరాజ్‌ను ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. నూతన మఠాధిపతి శ్రీఅమృత్‌దాస్ ఖాకీ మహరాజ్‌నుకల్సి ఆశీర్వదించిన వారిలో మహంత్ శ్రీసంజీవ్‌దాస్‌జీ మహరాజ్,మహంత్ శ్రీభగిరథ్ దాస్‌జీ మహరాజ్,మహంత్ అయోధ్యదాస్‌జీ ఉదాని మహరాజ్,మహంత్ శ్రీరాహుల్‌దాస్‌జీ మహరాజ్,మహంత్ శ్రీప్రభుదాస్‌జీ మహరాజ్, మహంత్ శ్రీమదన్‌మోహన్‌దాస్‌జీ మహరాజ్, మహంత్‌అరుణ్‌దాస్‌జీ మహరాజ్,మహంత్ శ్రీవివేకానంద్‌దాస్‌జీ మహరాజ్‌లు విచ్చేసి, నూతన మఠాధిపతి శ్రీఅమృత్‌దాస్‌జీ ఖాకీ మహరాజ్‌ను ప్రత్యేకంగా ఆశీర్వదించి, శుభకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విష్ణుదాస్ మహరాజ్,మున్నుస్వామి మహరాజ్,సంజయ్‌దాస్ మహరాజ్,సురేందర్‌దాస్ మహరాజ్,అమిత్ షా మహరాజ్, దీపక్ దాస్ మహరాజ్,మాధవ్‌దాస్‌జీ మహరాజ్,చేతన్‌గిర్‌జీ మహరాజ్‌లుకూడకల్సి నూతన మఠాధిపతికి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మఠాధిపతి శ్రీ అమృత్‌దాస్‌జీ ఖాకీ మహరాజ్ భక్తులంద రిని ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ప్రారంభంలో శ్రీజగన్నాథ్ ద్వార్ మఠంలోనున్న విగ్రహ మూర్తులకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.





# కేటీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డిపై నిలబడే దమ్ముందా

**● మల్కాజ్ గిరి పార్లమెంట్‌లో గెలిచేది కాంగ్రెస్ యే**

**● సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై చాలెంజ్ విసిరే దమ్ము కేటీఆర్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం రాత్ర కూకట్ పల్లి నియోజకవర్గం లో జరిగిన మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రజలు సుభిక్షంగా ఉంటే టిఆర్ఎస్ నాయకులకు నచ్చుదం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 6 గ్యారంటీల హామీతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 15 స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడానికి తెలంగాణ రాష్ట్రం కీలకపాత్ర పోషిస్తుంది అని అన్నారు.

# పోలీస్ సిబ్బంది పిల్లలకు ఉచితంగా హెల్మెట్‌ను పంపిణీ చేసిన ట్రాఫిక్ డి.సి.పి.-1 ఎల్.సుబ్బారాయుడు....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మేము హెల్మెట్ ధరిస్తున్నాం.... మీరుకూడ తప్పకుండ హెల్మెట్ ధరించండి.... హెల్మెట్ వస్తువుకాదు.... తమ ప్రాణాలను కాపాడే ఆయుధం.... అంటూ ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు,అధికార సిబ్బంది,విద్యార్థులుకల్సి ప్ల కార్డులు ధరించి ర్యాలీ నిర్వహించారు. గురువారం నార్త్ జోన్ బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏ.సి.పి. జి. శంకర్‌రాజు ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పి.జి. కాలేజీ ఆడిటోరియంలో ట్రాఫిక్ సిబ్బందికి,వారి పిల్లలకు హెల్మేట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది,వారి పిల్లలకు ఉచితంగా హెల్మేట్‌ను పంపిణీ చేసి,వారి సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు,నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ద్వారా తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 డి.సి.పి. ఎల్. సుబ్బారాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఏక్కువగా యువత ఓవర్ స్పీడ్,రాంగ్ రూట్,సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారని,ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగ్గా హేల్మేట్ ధరించాలని, మోటార్ వాహనాల చట్టం ప్రకారం రైడర్,పిలియన్ రైడర్ తప్పని సరిగ్గా హెల్మేట్ ధరించాలని, వాహనం ముందు కూర్చొన్న వ్యక్తి ప్రాణాలు ఏంత ముఖ్యమో వెనుక కూర్చొన్న వ్యక్తి ప్రాణాలుకూడ అంతే ముఖ్యంఅని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అదనపు డి.సి.పి. ఎస్. రంగారావు, ఏ.సి.పి. టి.టి.ఐ.బేగంపేట్ జి. శంకర్‌రాజు,ఇన్స్పెక్టర్ వి. రాంచందర్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి.జి. కాలేజీ ప్రిన్సిపాల్ ప్ర. జె.రవికుమార్,వైస్ ప్రిన్సిపాల్ డా. మృదులా, ట్రాక్స్ ఎస్ సోసైటీ ప్రాజెక్ట్ హెడ్ ఆరాధన జైన్, ప్రాజెక్టు ఆఫీసర రాజేష్ నీమ్‌కర్‌లు పాల్గొన్నారు.

